

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 సంచిక : 246 శనివారం 23 మే 2026 పేజీలు 8 వెల : 05




## ఉపాధి కల్పన మా బ్రాండ్
# గొడ్డలి జగన్ బ్రాండ్

- మంత్రి నారా లోకేశ్
- కడప జిల్లాలో మంత్రి లోకేశ్ పర్యటన
- టి.కోడూరులో 600 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు ప్రారంభించిన మంత్రి లోకేశ్
- రూ.2,400 కోట్లతో సోలార్ ప్లాంట్లు నిర్మించిన ఎస్ఏఈఎల్ సంస్థ

**అమరావతి**

డబుల్ ఇంజిన్ సర్కారు పవర్ ఎలా ఉంటుందో జమ్మలమడుగుకు వచ్చిన సోలార్ పరిశ్రమే నిదర్శనమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మిగిలిన నియోజకవర్గాలు మాకో పరిశ్రమ కావాలని అడుగుతుంటే జమ్మలమ డుగును వెతుక్కుంటూ కంపెనీలు వస్తున్నా యని గుర్తు చేశారు. కడప జిల్లా కొండా పురం మండలం టి.కోడూరులో నిర్మించిన 600 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను మంత్రు లు గొట్టిపాటి రవి, సవిత, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి - మిగతా3లో

# తీవ్ర ఉష్ణోగ్రతలు ఉన్నచోట్ల సెలవులు ప్రకటించండి

- అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం
- ఎండలు, వడగాలుల తీవ్రతపై సీఎం చంద్రబాబు సమీక్ష
- టెంట్లు, చల్లని నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ఇచ్చేలా చూడాలన్న సీఎం
- తీవ్ర ఉష్ణోగ్రత ఉన్నచోట్ల సెలవులు ప్రకటించేలా చూడాలని సీఎం దిశానిర్దేశం



**అమరావతి**

రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను రక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు నిరంతరం హెచ్చరికలు పంపాలని సూచించారు. ఎండల తీవ్రత మరీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులను బట్టి స్థానికంగా సెలవులు ప్రకటించాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో తీవ్రస్థాయిలో నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలు, వడ గాల్పుల నేపథ్యంలో ప్రజారోగ్యం, వారి భద్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యవసర సమీక్ష నిర్వహించారు. తీవ్రస్థాయి ఎల్?నినో కారణంగా హీట్ వేవ్ తీవ్రత కూడా గణనీయంగా పెరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజలకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేలా రద్దీగా ఉన్న ప్రాంతాలు, ప్రజలు ఎక్కువగా తిరిగే చోట్ల చల్లని మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సీఎం స్పష్టం చేశారు. వడగాలుల నుంచి ఎలా రక్షించుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా - మిగతా3లో

## భారత్, సైప్రస్ సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి

- కొత్త వేగాన్ని అందించడానికి రెడీ: మోదీ
- ఉగ్రవాదం కట్టడికి జాయింట్ వర్కింగ్ గ్రూప్
- ఇది భవిష్యత్ దృష్టితో కూడుకున్న అనుబంధం
- భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం- భారత్‌కు మద్దతు



### 2028 డిసెంబర్‌లోపు
## అన్ని ప్రాజెక్టుల్లో ఉత్పత్తి ప్రారంభించాలి



- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం
- రూ.21.64 లక్షల కోట్ల పెట్టుబడులను వేగవంతం చేయాలని దిశానిర్దేశం
- ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి ప్రాజెక్టుల గ్రౌండింగ్ – 2028 చివరినాటికి ఉత్పత్తి

**అమరావతి**

రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి సీఎం చంద్రబాబు కొత్త బాటలు వేశారు. రూ.21.64 లక్షల కోట్ల పెట్టుబడుల గ్రౌండింగ్‌ను సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలని, 2028 డిసెంబరు లోపు అన్ని ప్రాజెక్టుల్లో ఉత్పత్తి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో సరికొత్త అధ్యాయానికి - మిగతా3లో




## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- సమాజసేవను శిక్షగా ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ
- సమాజసేవను శిక్షగా విధించే విధివిధానాలు ఆమోదిస్తూ ఉత్తర్వులు
- హైకోర్టు మార్గదర్శకాలను ఆమోదిస్తూ జీవో ఇచ్చిన రాష్ట్ర హోంశాఖ
- నేరస్వభావం మేరకు శిక్షలు విధించనున్న న్యాయస్థానాలు

# 47 నాటౌట్!

- తెలుగురాష్ట్రాల్లో భానుడి ఉగ్రరూపం..
- ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్.. ఆ టైంలో బయటకొస్తే..
- గత రెండ్రోజులుగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు సూర్యుడు చుక్కలు చూపిస్తున్నారు
- ఉదయం 8 అయిందంటే చాలూ భానుడి భగభగలతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు
- కొన్ని జిల్లాల్లో అయితే ఏకంగా మునుపెన్నడూ లేని విధంగా 47 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.
- ఎండల పట్ల జనాలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.




**హైదరాబాద్/అమరావతి**

తెలుగురాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 8 అయితే చాలూ భానుడు అగ్నిగోళంగా మారిపోతున్నా యి. దీంతో ప్రజలు అడుగుబయటపెట్టాలంటేనే భయప డిపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 43 నుంచి 47 డిగ్రీల వరకు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతు న్నాయి. అత్యధికంగా భద్రాచలంలో దాదాపు 47 డిగ్రీలు వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అయితే రాబోయే ఒకటి రెండ్రోజు పాటు పరిస్థితి ఇలానే ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఆ తర్వాత రుతుపవనాల రాకతో తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం చల్లబడే అవకాశం - మిగతా3లో

## నీట్ లీక్‌పై 'ప్రధాన మంత్రి', 'మంత్రి ప్రధాన్' జవాబుదారీగా ఉండాలి

- ఎన్డీఏ ఒక నేషనల్ ట్రామా ఎజెన్సీగా మారిందని కాంగ్రెస్ విమర్శ
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన పరీక్షల్లో జరిగిన విస్తృత అవకతవకలకు సంబంధించిన సాక్ష్యాలను కేంద్ర ప్రభుత్వం, ఇతర వ్యవస్థలు అణచివేయడానికి ప్రయత్నిస్తున్నాయి
- నీట్ నిర్వహించే పరీక్షల్లో విచ్చలవిడిగా జరుగుతున్న అవకతవకలు, మోసాలను దాచిపెట్టేందుకు పేపర్ లీక్ మాఫియాతో కుమ్మక్కవుతున్నాయి.
- సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్





## 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

- బంగ్లా, పాక్ సరిహద్దులు ఇక సేఫ్?!
- వచ్చే ఏడాదిలో 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టును ప్రారంభించనున్న కేంద్రం
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెల్లడి
- బీఎస్ఎఫ్ ఏర్పడిన 60వ సంవత్సరంలో మేము ఈ స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్టును ప్రారంభించనున్నాం
- పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దులను అభేద్యంగా మారుస్తామని బీఎస్ఎఫ్ దళాలకు నేను హామీ ఇస్తున్నాను

# 47 నాటౌట్..

-మొదటిపేజీ తరువాయి

ఉన్నట్టు తెలుస్తోంది.

ఇక భారీ ఉష్ణోగ్రతల నేపథయంలో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో తోపాటు నల్గొండ ఖమ్మం జిల్లాలో రెడ్ అల్లర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. అలాగే రాష్ట్రంలో మరి కోన్ని ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అయితే 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటితే పర్యావరణ సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఒక్కరోజులోనే రెండు నుంచి మూడు డిగ్రీలు ఉష్ణోగ్రతలు పెరిగినట్టు తెలిపింది.

అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ తెలంగాణ తరహా వాతావరణ పరిస్థితులే కనిపిస్తున్నాయి. అక్కడ కూడా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రలు నమోదవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు 44 నుండి 47 వరకు నమోదయ్యే అవకాశం ఉంది. ఇక గురువారం పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో ఈ సీజన్‌లోనే అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదైనట్టు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలో ఏలూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉదయం అంతా ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అయిన



జనాలకు పలు జిల్లాల్లో రాత్రి కురిసిన వర్షం ఉపశమనం కలిగింది. ఇవాళ కూడా పలు జిల్లాల్లో ద్రోణి ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

దేశ వ్యాప్తంగా నమోదవుతున్న భారీ ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరించింది. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్న పిల్లలు జాగ్రత్తగా ఉండాలి. ఓఆర్ఎస్, లవణాలు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు ఎక్కువగా తీసుకోవడం మంచిదని పేర్కొంది.

# 2028 డిసెంబర్‌లోపు అన్ని ప్రాజెక్టుల్లో ఉత్పత్తి ప్రారంభించాలి

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. రాష్ట్రానికి వచ్చిన రూ.21.64 లక్షల కోట్ల పెట్టుబడులను వేగవంతం చేస్తూ, ఈ ఏడాది సెప్టెంబరు నాటికి ప్రాజెక్టుల గ్రౌండింగ్ పూర్తి చేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. పర్యాటక, ఐటీ రంగాల నుంచి గ్రీన్ ఎనర్జీ వరకు అన్ని రంగాల్లోనూ 2028 డిసెంబరు నాటికి ఉత్పత్తి ప్రారంభించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మంత్రంతో రాష్ట్ర యువతకు లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఒప్పందాలు, ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టులపై మంత్రుల కమిటీతో సీఎం క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఎంఓయూల స్థితిగతులు, ప్రాజెక్టుల పురోగతిపై మంత్రి నారా లోకేశ్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 23 నెలల్లో రూ.21,64,258 కోట్ల విలువైన 756 ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయని, వీటితో 21,20,567 ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.

**282 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం**

ఇప్పటివరకు రూ.11.47 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి మొత్తం 282 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.4.32 లక్షల కోట్లు, 2025-26లో రూ.4.72 లక్షల కోట్లు, 2026-27లో ఈనెల వరకు రూ.2.39 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. వీటిలో ఇప్పటికే 114 ప్రాజెక్టులు గ్రౌండింగ్ అయ్యాయి. 2026 సెప్టెంబరు నాటికి అన్ని ప్రాజెక్టుల గ్రౌండింగ్ లక్ష్యంగా పనిచేయాలని సీఎం సూచించారు.

**మూడు రోజుల్లో 2 వేల ఎకరాల రిజిస్ట్రేషన్**

పర్యావరణం సహా ఇతర అనుమతులు, విద్యుత్, నీరు, రహదారులు వంటి మౌలిక వసతులు, భూముల రిజిస్ట్రేషన్, స్థానిక సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సీఎం చెప్పారు. బీపీసీఎల్, ఇండోసోల్, శ్రీ సిటీ ఫేజ్-×× వంటి ప్రాజెక్టులకు భూసేకరణ వేగంగా కొనసాగుతోందని అధికారులు వివరించారు. బీపీసీఎల్ ప్రాజెక్టుకు అవసరమైన 3 వేల ఎకరాల్లో 2 వేల ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ కేవలం మూడు రోజుల్లో పూర్తి చేశామన్నారు.

**సింగిల్ పోర్టల్ డ్యాష్‌బోర్డు**

ప్రాజెక్టుల గ్రౌండింగ్, అనుమతులు, ఉద్యోగాల కల్పనపై సింగిల్ పోర్టల్‌లో డ్యాష్‌బోర్డు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. భూ కేటాయింపుల్లో తొలుత పర్యాటక ప్రాజెక్టులకు, ఆ తర్వాత ఐటీ కంపెనీలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. టూరిజం, ఐటీ ప్రాజెక్టులకు మల్టీపర్పస్ భవనాల నిర్మాణం చేపట్టాలని సూచించారు.

**'గోవా ప్లస్'గా సూర్యలంక**

సూర్యలంక బీచ్ ఫ్రంట్‌ను 'గోవా ప్లస్'గా తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేయాలని, బాపట్ల బీచ్‌కు త్వరలో మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 21 ప్రధాన ఆలయాలను కలుపుతూ టెంపుల్ టూరిజం ప్రాజెక్టు వేగంగా చేపట్టాలన్నారు. ఐటీ ప్రాజెక్టులు 18 నెలల్లో కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని స్పష్టం చేశారు.

**160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యం**

సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ తయారీ ప్రాజెక్టులను ప్రోత్సహించాలని దిశానిర్దేశం చేశారు. ట్రాన్స్‌మిషన్‌తో పాటు సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని, 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యాన్ని వేగంగా చేరుకోవాలన్నారు. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు.

**ఫుడ్ ప్రాసెసింగ్, షిప్ బిల్డింగ్‌పై ఫోకస్**

2027 డిసెంబరు నాటికి 46 ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులు ఉత్పత్తి ప్రారంభించేలా పారిశ్రామికవేత్తలతో నిరంతరం సంప్రదింపులు చేయాలన్నారు. షిప్ బిల్డింగ్ సెంటర్, పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని చెప్పారు.

**పర్యావరణ హిత టెక్నాలజీ వాడాలి**

ప్రాజెక్టుల్లో పర్యావరణ హిత టెక్నాలజీ వినియోగించాలని సీఎం సూచించారు. తీర ప్రాంతాల్లో కాలుష్య కారకాలను సముద్రంలోకి విడిచిపెట్టకుండా చూడాలన్నారు. సూర్యలంక, నెల్లూరు మైపాడు బీచ్‌ల్లో పరిశుభ్రత పాటించాలని హెచ్చరించారు.

ఎంఎస్ఎంఈ రైట్ టు బిజినెస్ యాక్ట్: పరిశ్రమలకు ఎస్క్రో ఖాతా ఏర్పాటులో త్వరితగతిన కార్యాచరణ చేపట్టాలని, ఎంఎస్ఎంఈ రైట్ టు బిజినెస్ యాక్ట్ వెంటనే అమల్లోకి తేవాలని ఆదేశించారు. ఉత్పత్తుల నాణ్యత, ప్రొడక్ట్ పర్ఫెక్షన్‌పై ప్రత్యేకంగా ఫోకస్ చేయాలన్నారు.

**ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థ**

పరిశ్రమల గ్రౌండింగ్ వేగవంతం కోసం మంత్రుల కమిటీ కృషి చేస్తుండగా, విదేశాల నుంచి వచ్చే పెట్టుబడుల వివరాలను ఈడీబీ సేకరిస్తోంది. అన్ని శాఖల పెండింగ్ అంశాల పరిష్కారానికి ఐటీ పోర్టల్ అభివృద్ధి చేశారు. మంత్రి లోకేశ్ నేతృత్వంలోని కమిటీ ఎప్పటికప్పుడు పెట్టుబడిదారులతో సమావేశాలు నిర్వహిస్తోంది. ప్రాజెక్టుల వేగవంతమైన గ్రౌండింగ్ కోసం ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సమీక్షా సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, బీసీ జనార్దన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు

# ఉపాధి కల్పన మా బ్రాండ్ గొడ్డలి జగన్ బ్రాండ్

-మొదటిపేజీ తరువాయి

ప్రారంభించారు. రూ.2,400 కోట్ల వ్యయంతో ప్లాంట్లు నిర్మించిన సుఖ్ బీర్ ఆగ్రో ఎనర్జీ లిమిటెడ్ సంస్థను అభినందించారు. పరిశ్రమకు భూములిచ్చిన రైతుల త్యాగాలను మరిచిపోమని స్పష్టం చేశారు. యువతకు ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్ తీరుపై లోకేశ్ సెటైర్లు వేశారు. రాయలసీమను రతనాల సీమగా మార్చడమే తమ అజెండా అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ ఛార్జీలు తగ్గించే దిశగా గొట్టిపాటి కృషి చేస్తున్నారని తెలిపారు. "11 నెలల్లో ప్రాజెక్టు సాధించడం వెనుక రైతుల త్యాగం ఉంది. ఆంధ్ర రాష్ట్రం మొత్తం జమ్మలమడుగు వైపు చూస్తోంది. ఈ ప్రాంతానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయి. ఉపాధి కల్పన చంద్రబాబు వల్ల మాత్రమే సాధ్యం. ఉపాధి కల్పన మా బ్రాండు, గొడ్డలి జగన్ బ్రాండు. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనమిక్ రీజియన్లు నిర్మిస్తున్నాం. తిరుపతికి రాయల్ ఎన్‌ఫీల్డ్, ఫైటర్ జెట్ కంపెనీలు వస్తున్నాయి. గత పాలకులు కంపెనీలను తరిమేశారు. మీరు ఎలాంటి భరోసా ఇస్తారని ప్రశ్నించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపిస్తామని హామీ ఇచ్చాం. విధ్వంసం చేయడం నిమిషం పని, నిర్మించడం ఎంతో కష్టం" అని లోకేశ్ అన్నారు.




**రైతులను సేంద్రియ సాగువైపు ప్రోత్సహించాలి**

రైతులను సేంద్రియ సాగువైపు ప్రోత్సహించాల్సిన అవసరముందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ సీఎం చంద్రబాబు లక్ష్యమని చెప్పారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా జమ్మలమడుగు నియోజకవర్గం ముద్దనూరు మండలం పెనికలపాడులో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని లోకేశ్ సందర్శించారు. సమీకృత సేంద్రియ సాగు చేస్తున్న రైతు మునగాల ద్వారకానాథ రెడ్డి, ఆయన సోదరుడు రమణారెడ్డి, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లడానికి గల కారణాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. తమ గ్రామంలో 70 ఏళ్ల వయసున్న సేంద్రియ రైతు లక్ష్మీనారాయణను స్ఫూర్తిగా తీసుకుని తాము సేంద్రియ సాగు చేస్తున్నామని వివరించారు. మొదట ఒడిదొడుకులు ఎదుర్కొన్నా వ్యవసాయ అధికారుల ప్రోత్సాహంతో నిలదొక్కుకున్నామని చెప్పారు. ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో రైతు ద్వారకానాథరెడ్డి కుటుంబసభ్యులు ఇచ్చిన మామిడి పండును లోకేశ్ రుచి చూశారు.

**సేంద్రియ సాగు చేస్తూ స్థిరమైన ఆదాయం**

ఉమ్మడి కుటుంబానికి చెందిన 17 ఎకరాల్లో ద్వారకానాథ్‌రెడ్డి, రమణారెడ్డి ప్రకృతి సేద్యం చేస్తున్నారు. పంటలు, పశుపోషణ, కోళ్లు, చేపల పెంపకం వంటి వాటిని ఒకదానికొకటి అనుసంధానం చేసి సమీకృత సేంద్రియ సాగు చేస్తూ స్థిరమైన ఆదాయం అర్జిస్తున్నారు. తమ పొలంలో మామిడి, బత్తాయి, ఉసిరి, కొబ్బరి, చిన్న నిమ్మ, నేరేడు, జామ, మునగ, రామాఫలం, సీతాఫలం పంటల సాగుతో పాటు 250 వరకు నాటుకోళ్ల పెంపకం, 60 వరకు పొట్టేళ్లు, చేపల సాగు చేస్తున్నారు. "విద్యుత్ ఛార్జీలు తగ్గించే దిశగా గొట్టిపాటి కృషి చేస్తున్నారు. నమ్మిన సిద్ధాంతాల కోసం అహర్నిశలు సవిత కృషి చేస్తున్నారు. ప్రాజెక్టును 11 నెలల్లో సాధించడం వెనుక రైతుల త్యాగం ఉంది. ఆంధ్ర రాష్ట్రం మొత్తం జమ్మలమడుగు వైపు చూస్తోంది. జమ్మలమడుగుకు అనేక పరిశ్రమలు వస్తున్నాయి. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనమిక్ రీజియన్లు నిర్మిస్తున్నాం. తిరుపతికి రాయల్ ఎన్‌ఫీల్డ్, ఫైటర్ జెట్ కంపెనీలు వస్తున్నాయి. రాయలసీమను రత్నాల సీమగా మార్చడమే మా అజెండా. ప్రభుత్వం కొనసాగింపు అనేది రాష్ట్రానికి చాలా అవసరం. 20 లక్షల మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో పని చేస్తున్నాం. విన్-విన్ విధానంలో కలిసికట్టుగా పనిచేసి చరిత్ర సృష్టిద్దాం. పరిశ్రమ భాగస్వామ్యంలో దీర్ఘకాల ప్రయాణానికి తొలి అడుగు. జమ్మలమడుగులో సోలార్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తాం. జమ్మలమడుగు యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తాం. యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి." – నారా లోకేశ్,

## తీవ్ర ఉష్ణోగ్రతలు ఉన్నచోట్ల సెలవులు ప్రకటించండి

-మొదటిపేజీ తరువాయి

కలెక్టర్లు మీడియా సమావేశాలు నిర్వహించాలని చంద్రబాబు సూచించారు. మీడియాతో పాటు సామాజిక మాధ్యమాల ద్వారా నిరంతరం సమాచారాన్ని చేరవేయాలని నిర్దేశించారు. ప్రజల ప్రాణాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఎండ తీవ్రత నేపథ్యంలో బయటకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకుండా ఉండాలని సూచించారు. ఈ అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి జిల్లా కలెక్టర్లు, మండల స్థాయి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో 1349 హీట్ షెల్టర్లు, చలి వేంద్రాలు ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. 446 ట్రాఫిక్ జంక్షన్లలో వాహనదారులు, పోలీసులకు నీడ కల్పించేలా ఏర్పాట్లు చేశామన్నారు. మరోవైపు ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న మూగ జీవులు, పక్షులకు కూడా నీటి తొట్టెలు, మట్టి కుండలతో నీటిని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

**ఎక్కడా తాగు నీటి కొరత రాకూడదు**

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా చూడాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. నీటి ఇబ్బందులు ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. 2015లో బలమైన ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో 50.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డు అయ్యిందని, ఈ ఏడాదిలోనూ ఎల్ నినో ప్రభావంతో ఇప్పటి వరకూ 48 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు రాష్ట్రంలో నమోదు అయినట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు.

గడిచిన మూడు రోజులుగా 45 డిగ్రీల నుంచి 48 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పెరిగాయన్నారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపుపై దృష్టి సారించాలని సీఎం చంద్రబాబు సూచించారు. భూగర్భ జలాలు పెరిగితే పచ్చదనం పెరుగుతుందని తద్వారా తీవ్ర ఉష్ణోగ్రతల ప్రభావం నుంచి కొంత మేర ఉపశమన లభిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. అన్నమయ్య జిల్లానే దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోందని వెల్లడించారు. ఇతర జిల్లాలతో పోలిస్తే అన్నమయ్య జిల్లాలో తక్కువ ఉష్ణోగ్రత నమోదైందని స్పష్టం చేశారు. తీవ్రస్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతాల్లో హెచ్చరికలు, అప్రమత్తత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు సమాచారం చేరవేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు.

వచ్చే వారం రోజుల పాటు నిత్యం ప్రజలను అప్రమత్తం చేసేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. ఈ సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్, పురపాలక, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, విపత్తు నిర్వహణ, వైద్యారోగ్య శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**బయటికొస్తే మంటలు, ఇళ్లలోకి సెగలు**

ఎండలతో రాష్ట్రం భగ్గుమంటోంది. ఇల్లు దాటి బయటకొస్తేనే కాదు ఇంటి లోపలా ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోయాయి. నిప్పుల కుంపటి ముందున్నట్లు ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. 2 రోజులుగా పల్నాడు జిల్లా భగ్గుమంటోంది. రాష్ట్రంలోనే అత్యధికంగా పిడుగురాళ్లలో బుధవారం 47.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైతే గురువారం ఏకంగా 48.1 డిగ్రీలకు చేరింది. ఇదే జిల్లా అచ్చంపేటలోనూ 47.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సాయంత్రానికైనా వాతావరణం మారుతుందని ఆశిస్తున్న ప్రజలకు రాత్రయినా ఉక్కపోతలు తగ్గట్లేదు.

**రాష్ట్రంలో నేడు పలుచోట్ల తీవ్రమైన ఎండలు, వడగాలులు :**

ఇవాళ ప.గో.జిల్లా తణుకులో 44.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
అనకాపల్లి జిల్లా దేవరాపల్లిలో 44.7 డిగ్రీలు
పిడుగురాళ్లలో 43.8, సాలూరులో 42.4, విశాఖ రూరల్‌లో 42.1 డిగ్రీలు
15 జిల్లాల పరిధిలోని 67 మండలాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు
రేపు, ఎల్లుండి 13 మండలాల్లో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం
రేపు ఉమ్మడి తూ.గో., ప.గో. జిల్లాల్లో 46-48 డిగ్రీలు నమోదయ్యే అవకాశం
రేపు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో 46-48 డిగ్రీలు నమోదయ్యే అవకాశం
ద్రోణి ప్రభావంతో రాయలసీమలో తేలిక నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

రాష్ట్రంలో సమాజ సేవను(కమ్యూనిటీ సర్వీసు) శిక్షగా విధించే విధివిధానాలను ఆమోదిస్తూ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. భారతీయ న్యాయసంహిత, నాగరిక సురక్ష సంహితల ఆధారంగా రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన మార్గదర్శకాలను ఆమోదిస్తూ జీవో 108 ని రాష్ట్ర హోంశాఖ విడుదల చేసింది. అందులో భాగంగా నేర స్వభావాన్ని బట్టి ఒకరోజు నుంచి 31 రోజులు, అలాగే 40 గంటల నుంచి 240 గంటల వరకు సమాజసేవ శిక్షలను న్యాయస్థానాలు విధించేందుకు ఇకపై వీలు కలుగుతుంది.




ఆసుపత్రులు, మున్సిపాలిటీలు, జంతుప్రదర్శనశాలలు, పబ్లిక్ పార్కులు, ప్రభుత్వ విద్యాసంస్థలు, లైబ్రరీలు, పోలీసు ట్రాఫిక్ నియంత్రణ వంటి వాటిల్లో పనిచేయడాన్ని సమాజ సేవను శిక్షలుగా విధించేందుకు అవకాశం కల్పించారు.

**తప్పు చేసిన వారిలో పరివర్తన**

చిన్న చిన్న నేరాలకు జైలు శిక్షలకు బదులుగా సమాజసేవను శిక్షగా విధించే విధానం ఇప్పటికే పలు దేశాల్లో అమల్లో ఉంది. దీనివల్ల తప్పు చేసిన వారిలో పరివర్తన రావడంతో పాటు సమాజానికి మేలు జరుగుతుంది.

సేవలు అందించే ప్రదేశాలు : కోర్టుల ఆదేశాల మేరకు నేరస్థులు కింది విభాగాల్లో సేవలు అందించాల్సి ఉంటుంది.

ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు
మున్సిపల్ కార్యాలయాలు, పారిశుద్ధ్య విభాగాలు
ప్రభుత్వ పాఠశాలలు, గ్రంథాలయాలు
పబ్లిక్ పార్కులు, జూ పార్కులు
ట్రాఫిక్ నియంత్రణ, సహాయక చర్యలు

**శిక్షా కాలం**

నేరం యొక్క తీవ్రతను బట్టి న్యాయస్థానాలు 1 రోజు నుంచి 31 రోజుల వరకు ఈ శిక్షను విధిస్తాయి. అలాగే రోజువారీగా 40 నుంచి 240 గంటల వరకు సమాజసేవ చేయాల్సి ఉంటుంది.

**ఎలాంటి నేరాలు**

చిన్న చిన్న దొంగతనాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలు, మద్యం మత్తులో అసభ్యంగా ప్రవర్తించడం, చిన్నపాటి గొడవలు వంటి కేసుల్లో ఈ శిక్షను విధిస్తారు. అలాగే పరువు నష్టం లాంటి మైనర్ కేసుల్లో మొదటిసారి దోషులుగా తేలిన వారికి ఈ శిక్షలను విధించే అవకాశం ఉంది.

ఎలాంటి సేవలు : దోషులుగా తేలిన వారు స్థానిక ఆసుపత్రులలో సహాయకులుగా పనిచేయడం, రోడ్లు, పబ్లిక్ పార్కులు శుభ్రపరచడం, వృద్ధులకు సహాయం చేయడం, మొక్కలు నాటడం, ట్రాఫిక్ నియంత్రణ, సహాయక చర్యలు వంటి పనులు చేయాల్సి ఉంటుంది.

ప్రధాన ఉద్దేశం : నేరస్థులలో పశ్చాత్తాపాన్ని కలిగించడం, వారిని సామాజిక బాధ్యత గల వ్యక్తులుగా మార్చడం, జైళ్లపై భారాన్ని తగ్గించడం ఈ విధానం యొక్క ముఖ్య ఉద్దేశం.

లాభాలు: దీని ద్వారా నేరస్థులకు జైలు వాతావరణం దూరమవుతుంది. అలాగే వారిలో సామాజిక బాధ్యత, పశ్చాత్తాపం పెంపొందుతాయి.ఉంటుంది.

**ఎలాంటి నేరాలు**

చిన్న చిన్న దొంగతనాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలు, మద్యం మత్తులో అసభ్యంగా ప్రవర్తించడం, చిన్నపాటి గొడవలు వంటి కేసుల్లో ఈ శిక్షను విధిస్తారు. అలాగే పరువు నష్టం లాంటి మైనర్ కేసుల్లో మొదటిసారి దోషులుగా తేలిన వారికి ఈ శిక్షలను విధించే అవకాశం ఉంది.


ఎలాంటి సేవలు : దోషులుగా తేలిన వారు స్థానిక ఆసుపత్రులలో సహాయకులుగా పనిచేయడం, రోడ్లు, పబ్లిక్ పార్కులు శుభ్రపరచడం, వృద్ధులకు సహాయం చేయడం, మొక్కలు నాటడం, ట్రాఫిక్ నియంత్రణ, సహాయక చర్యలు వంటి పనులు చేయాల్సి ఉంటుంది.


ప్రధాన ఉద్దేశం : నేరస్థులలో పశ్చాత్తాపాన్ని కలిగించడం, వారిని సామాజిక బాధ్యత గల వ్యక్తులుగా మార్చడం, జైళ్లపై భారాన్ని తగ్గించడం ఈ విధానం యొక్క ముఖ్య ఉద్దేశం.

లాభాలు: దీని ద్వారా నేరస్థులకు జైలు వాతావరణం దూరమవుతుంది. అలాగే వారిలో సామాజిక బాధ్యత, పశ్చాత్తాపం పెంపొందుతాయి.

# అర్ధరాత్రి గాలివాన బీభత్సవం

## - అనేక ఎకరాలలో అరటి నేలమట్టం






పులివెందుల రూరల్ కదిలించే వార్త మే 22

పులివెందుల నియోజకవర్గం పరిధిలో గురువారం రాత్రి అకాల వర్షం మరియు భారీ ఎత్తున గాలులు వీచడంతో అరటిపంట నేల కూలడంతో రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన బలమైన గాలులతో వర్షం కురువగా కొట్టాల, మబ్బు చింతలపల్లి, తుమ్మలపల్లె గ్రామాలలో గాలివానకు అరటి చెట్లు మరియు కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. కొట్టాల గ్రామంలో రైతు శ్రీనాథ్ 1.5 ఎకరాలలో అరటి మొత్తం నేలమట్టం కావడంతో భారీ నష్టం ఏర్పడిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికి వచ్చే సమయంలో గాలితో కూడిన వర్షం కురవడంతో అరటి చెట్లు కింద పడిపోవడం కారణంగా అధిక మొత్తంలో నష్టం నష్టం వాటిల్లినదని అరటి పంటకు ఎకరాకు రెండు లక్షలు పైచిలుకు పెట్టుబడి పెట్టి సాగు చేశామని ఒకవైపు ధరలు పడిపోవడంతో పాటు మరోవైపు ప్రకృతి కరుణించకపోవడంతో రైతులకు నష్టమే వాటిల్లుతోందని దయచేసి ప్రభుత్వం రైతాంగ ఆవేదనను పరిగణలోనికి తీసుకొని ఆదుకునే ప్రయత్నం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పులివెందులలో పిడుగు ప్రభావం

## - పాక్షికంగా దెబ్బతిన్న ప్రహరీ గోడ





పులివెందుల కదిలించే వార్త మే 22

పులివెందులలో గురువారం రాత్రి పిడుగుపాటుకు భవనం ప్రహరీ గోడ పాక్షికంగా దెబ్బతినడం జరిగింది. వివరాలలోకి వెళితే గురువారం అర్ధరాత్రి ఉరుములు మెరుపులతో కూడినటువంటి వర్షానికి రాణి తోపు పరిసర ప్రాంతాల్లో పురుషోత్తం రెడ్డి వీధి ఆసం రాజారెడ్డి నివాస గృహం రెండవ అంతస్తు నందు పిడుగుపాటు ప్రభావంతో ఎలివేషన్ గోడ పాక్షికంగా దెబ్బతినగా పిడుగు ప్రభావంతో ఇంటిలో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడడంతో యజమాని కుటుంబ సభ్యులు ఆందోళనకు గురికాగా ప్రమాద తీవ్రత పాక్షికం కావడంతో ఇంటి యజమాని ఆసం రాజారెడ్డి ఊపిరి పీల్చుకున్నారు. పిడుగుపాటు నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం కేవలం హెచ్చరికలకే పరిమితం కాకుండా పిడుగుపాటు సమయంలో భౌతిక రక్షణ మరియు సామాజిక అవగాహన తదితర అంశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# అంధుల ఆశ్రమం అన్న దానం



పులివెందుల కదిలించే వార్త మే 22

పులివెందుల పట్టణం కచేరీ రోడ్డు గీత మందిరం పక్కన ఉన్న శ్రీ వీర నారాయణా స్వామి అంధుల ఆశ్రమం యందు గోల గణ ప్రసాద్ రావు (పులివెందుల ట్రాఫిక్ సిఐ ) చేతుల మీదుగా గౌలగణ సంతోష్ సౌజన్య దంపతుల కుమార్తె గోల గణ జ్ఞాన దీపిక ఉడ గోల గణ బాను శంకర్ పుట్టిన రోజు సందర్భంగా భోజనం అందజేశారు గోల గణ ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పిల్లల పుట్టిన రోజు సందర్భంగా దేవాలయముడడ అశ్రమం భోజనం ఏర్పాటు చేసేవారు ఆని తెలియ జేశారు కుటుశీబ సభులు కు దేవ దేవడు ఆశీస్సులు తోడుగా ఉండాలి అని అందులు డవృదులు అశిర్వదము డ కృతజ్ఞత అభి నందనం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివ శంకర్, కొందరు రక్షక భటులు ఆశ్రమం నిర్వాహకులు అనిమెల రామ మోహన్ పాల్గొన్నారు

# బాల లక్ష్మి నారాయణ నేత్రదానం ఇద్దరు అంధుల కు చూపు





లింగాల కదిలించే వార్త మే 22

లింగాల మండలం ఇప్పట్ల గ్రామానికి చెందిన బాల లక్ష్మీనారాయణ (48 సంవత్సరాలు) శుక్రవారం మరణించడం తో ఆయన భార్య నారాయణమ్మ,కుమారుడు వంశీకృష్ణ,కుమార్తె లు భార్గవి,వాసంతి, అన్న లింగాల మండల విద్యా శాఖ అధికారి రామక్రిష్ణయ్య లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో రఘురామ్ పార్ధివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని ఎల్ వి ప్రసాద్ నేత్రాలయానికి పంపడం జరిగింది. ఈ సందర్బంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ఒక మనిషి మరణానంతరం మట్టిలో కలసిపోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో ఈ ప్రపంచాన్ని చూడలేక బాధ పడుతూ ఉన్న ఇద్దరు అంధుల కు చూపు ఇచ్చి మరణించిన తరువాత కూడా మళ్ళీ ఈ ప్రపంచాన్ని చూసేలా జీవించే నేత్రదానం అనే బృహత్కార్యం తో అంధ రహిత సమాజం కోసం ప్రతి కుటుంబం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సభ్యులు క్రిష్ణారెడ్డి, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించాలి

## - జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మౌనుద్దీన్





వేముల కదిలించే వార్త మే 22

ప్రజలందరూ తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమల నివారణకు ప్రతి శుక్రవారం తప్పనిసరిగా 'డ్రై డే' (పొడి రోజు) పాటించాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మౌనుద్దీన్ పిలుపునిచ్చారు. వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేల్పులలో శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి ఆయన పలు నివాస ప్రాంతాలను సందర్శించి, ఇళ్లలోని నీటి నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాజా మౌనుద్దీన్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నాయని, ఇటువంటి వాతావరణంలో అంటువ్యాధులు, జ్వరాలు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగినంత మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని సూచించారు. అనంతరం సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ... ఇళ్ల పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల ఉత్పత్తిని అరికట్టవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో శుక్రవారం రోజున వాటర్ ట్యాంకులు, కూలర్లు, పూల కుండీలలోని నీటిని తొలగించి 'డ్రై డే' పాటించాలని కోరారు. దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయని, వీటికి నివారణే ఏకైక మార్గమని ఆయన చెప్పారు. నిల్వ ఉన్న నీటిలోనే దోమలు గుడ్లు పెడతాయని, కాబట్టి నీటి పాత్రలపై మూతలు ఉంచాలని సూచించారు. రాత్రి వేళల్లో దోమతెరలు వాడాలని, జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి ఉచితంగా రక్త పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సినియర్ అసిస్టెంట్ నరేష్, సి.హెచ్.ఓ వీణాకుమారి, ఆరోగ్య కార్యకర్తలు శ్రీనివాసులు, నవనీత, ఆశా కార్యకర్తలు శాంతి, లక్ష్మీదేవి మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చెప్పకుండా బీమా... ఇప్పుడు బలవంతపు వసూళ్లు

## - మా అనుమతి లేకుండా కట్టిన ప్రీమియం మేమెందుకు చెల్లించాలి

## - ఏపీజీబీ బ్యాంక్ తీరుపై రైతుల ఆగ్రహం

వేముల కదిలించే వార్త మే 22

వేముల ఏపీజీబీ బ్యాంక్ అధికారుల వ్యవహారం రైతుల్లో తీవ్ర ఆందోళన ఆగ్రహానికి దారితీసింది. 2025-26 సంవత్సరానికి సంబంధించిన ప్రధాన మంత్రి పసల్ బీమా యోజన ప్రీమియంను రైతుల అనుమతి లేకుండానే బ్యాంక్ అధికారులు చెల్లించి ఇప్పుడు ఆ మొత్తాన్ని రైతులపై బలవంతంగా మోపుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మాకు ఒక్క సమాచారం కూడా ఇవ్వలేదు. ఇప్పుడు లోన్ రెన్యువల్ కోసం బ్యాంకుకు వెళ్తే గత ఏడాది బీమా డబ్బులు కట్టాలని అంటున్నారు. డబ్బులు కట్టకపోతే రుణం పునరుద్ధరించమంటున్నారు. ఇది ఏ న్యాయం? అంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వ్యవసాయం నష్టాల్లో ఉండగా పంటలు సరిగా రాక అప్పుల ఊబిలో ఉన్న రైతులపై అదనంగా ఎకరాకు రూ.2000 రూపాయలు పైగా ప్రీమియం భారం వేయడం అమానుషమని రైతులు మండిపడుతున్నారు. ప్రభుత్వం చెప్పిందని బ్యాంక్ అధికారులు మా అనుమతి లేకుండా డబ్బులు కట్టేస్తే రేపు ఇంకేం చేస్తారో ? అని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం క్రాఫ్ ఇన్సూరెన్స్ కు తప్పనిసరిగా వ్యవసాయ అధికారుల ద్వారా క్రాప్ బుకింగ్ చేసుకోవాలని నిబంధన ఉందని అలాంటప్పుడు బ్యాంక్ అధికారులు వాళ్ళు ఇష్టం వచ్చిన పంటకు రైతు అనుమతి లేకుండా ఏ విధంగా ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై బ్యాంక్ అధికారులను ప్రశ్నించగా, ప్రభుత్వం పత్రికల్లో ప్రకటించిందగా రైతులు చూసుకుని ఉండాలనీ సమాధానం ఇవ్వడం మరింత వివాదానికి దారితీసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి రైతు పత్రికలు చదువుతాడా? వ్యక్తిగత సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత బ్యాంకులకు లేదా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని ఇతర బ్యాంకుల్లో ఇలాంటి పరిస్థితి లేకపోవడంతో ఏపీజీబీ అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రైతుల అనుమతి లేకుండా బీమా ప్రీమియం చెల్లించడం తర్వాత రుణాల పేరుతో బలవంతపు వసూళ్లకు దిగడం చట్టబద్ధమేనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, బ్యాంకింగ్ ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని రైతులకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు. అధికారులు స్పందించక పోతే భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని రైతుఊ హెచ్చరిస్తున్నాయి. ఈ విషయమై బ్యాంకు మేనేజర్ ను విలేకరులు సంప్రదించగా నిర్లక్ష్యం సమాధానం చెప్పడం జరిగినది పెద్ద పెద్ద పత్రికలలో వేశారని రైతులు చూసుకోవాలి కదా అని మాట మాట్లాడడం జరిగింది.

# క్షయ రహిత సమాజానికి కృషి

## - టీబీ అంతం మనందరి పంతం"








వేముల కదిలించే వార్త మే 22

టీబీ ముక్త్ భారత్ అభియాన్ (క్షయ రహిత భారత్ ) కార్యక్రమం లో భాగంగా శుక్రవారం వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ .శరణ్య ఆధ్వర్యంలో లో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధి "మైక్రో బ్యాక్టీరియం ట్యూబర్కులిన్ "అనే క్రిమి వలన గాలి ద్వారా ఒకరు నుండీ ఇంకొక్కరికి వ్యాపిస్తుంది. 2 వారాలకు మించి దగ్గు, రాత్రులు జ్వరం రావడం, ఆకలి లేకపోవడం, అక స్మాత్తుగా బరువు తగ్గడం, ఛాతి లో నొప్పి, దగ్గి నప్పుడు గళ్ళ లో రక్తం పడడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే గళ్ళ పరీక్ష చేయించుకోవాలి, ఈ రోజు నుండీ 3 రోజులు పాటు హై రిస్క్ గ్రామాలలోని ప్రజలకు ఎక్స్- రే తీసి నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుంది. ఇందులో వ్యాధి నిర్ధారణ అయినచో 6 నెలలు పాటు ఉచితంగా మందులు అందజేస్తారు, అలాగే చికత్స తీసుకొంటున్న వారికీ పోషకహారం కొరకు నెలకు 1000 రూపాయలు వారి బ్యాంకు అకౌంట్ కి నేరుగా ప్రభుత్వం జమ చేస్తుంది. మందులు సక్రమంగా మింగినచో వ్యాధి పూర్తిగా నయం అవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో డి వై .హెచ్ ఈ ఓ ఉషారాణి, సూపెర్వైసోర??స విజయలక్ష్మి, రమేష్, టీబీ సూపెర్వైసోర్ లక్ష్మి తేజ, సీనియర్ ల్యాబ్ సూపెర్వైసోర్ కుమార్, పి హెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు

## కరుణించి కాపాడమ్మా తల్లి.



పులివెందుల కదిలించే వార్త మే 22 పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రీతికరమైన అధిక జ్యేష్ఠ మాసము మొదటి శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్త మాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం,కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం అమ్మవారు విశేష పూల అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు విశేష పూల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకించి ఆలయున ఉదయం 10.30 నిమిషములకు రాహుకాల దీపాలు వెలిగించి రాహుకాల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ ప్రతి శుక్ర,పౌర్ణమి, అమావాస్య రోజున అమ్మవారికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చీర వడిబయ్యము, కుంకుమార్చన,బోనాలు సమర్పించి తమ మొక్కలు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు. ప్రత్యేకించి ఆది,మంగళ, శుక్రవారములు, పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి 108 ప్రదక్షిణములు చేసి 108 పసుపు కొమ్ముల మాల సమర్పించి నమస్కరించిన యెడల కోరిన కోరికలు తీరుతాయని భక్తుల అపారమైనటు వంటి నమ్మకము. కష్టాలలో ఉన్నపుడు అమ్మను స్మరించిన కష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకము. ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి.. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ,భక్తదులందరూ పాల్గొన్నారు

# మన ఊరి బడిలోనే మన పిల్లలను చేర్పించండి

## - ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

## - పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. విజయభాస్కర్ రెడ్డి



తొండూరు కదిలించే వార్త మే 22

తొండూరు మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో 'బడి బాట' కార్యక్రమం శుక్రవారం ఉత్సాహంగా జరిగింది. బడి ఈడు పిల్లలందరినీ ప్రైవేటు పాఠశాలల్లో కాకుండా మన ఊరి ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. విజయభాస్కర్ రెడ్డి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గత నాలుగైదు సంవత్సరాలుగా ఇనగలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని,దీనిని గ్రామస్తులంతా గమనిస్తూనే ఉన్నారని ఆయన గుర్తుచేశారు. 'మీ పిల్లలను మన ఊరి బడిలో చేర్పించి,పాఠశాల మరింత అభివృద్ధి చెందడానికి సహకరించాలి' అని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,అర్హత కలిగిన ఉపాధ్యాయులు,మధ్యాహ్న భోజనం,ఉచిత పుస్తకాలు,యూనిఫాం వంటి సౌకర్యాలు ఉన్నాయని,తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి జగన్మోహన్ రెడ్డి రాంబాబు విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనలో ఏపీ స్పీడ్ పెంచింది

**- రాయలసీమ అభివృద్ధికి సరికొత్త వెలుగులు -**

**- పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి**



**పులివెందుల కదిలించే వార్త మే 22** కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎస్ఏఈఎల్ కంపెనీ ఏర్పాటు చేసిన 600 మెగావాట్ల భారీ సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఘనంగా ప్రారంభించారు. ఇదే కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి తో కలిసి, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) సెల్ కంపెనీ ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. హరిత విద్యుత్ రంగంలో ఏపీ వేస్తున్న ఈ ముందడుగుతో రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు మరింత వేగవంతం కానున్నాయి. పరిశ్రమల స్థాపనలో ఏపీ స్పీడ్ పెంచింది అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు టిడిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ప్రగతి ప్రస్థానంలో మరో సువర్ణాధ్యాయం

**- యువతకు ఉపాధి అవకాశాలు రాయలసీమ పారిశ్రామికంగా అభివృద్ధి**







**జమ్మలమడుగు కదిలించే వార్త మే 22**

కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎస్ఏఈఎల్ సంస్థ ఏర్పాటు చేసిన 600 మెగావాట్ల భారీ సోలార్ విద్యుత్ ప్లాంట్లను రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, కడప జిల్లా కూటమి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు మరియు అశేష పార్టీ కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ దిశగా ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అడుగులు వేస్తోంది. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా ఎంతోమంది యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు, రాయలసీమ పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందనుంది. పెట్టుబడులకు, పారిశ్రామిక వృద్ధికి ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు బెస్ట్ డెస్టినేషన్ అని అన్నారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు టిడిపి ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పట్ల,మహిళా సాధికారత పట్ల టిడిపికి చిత్తశుద్ధి లేదు.

**- మహిళా సాధికారత పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్.**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



**వేంపల్లె కదిలించే వార్త మే 22**

స్త్రీ శక్తి థీమ్ తో మహానాడు నిర్వహించాలని టిడిపి నిర్ణయించడం హాస్యాస్పదమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లి లో తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ మహిళా సాధికారత పట్ల టిడిపికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని,మహిళల పట్ల టిడిపి కపట ప్రేమ పలకపోస్తుందని అన్నారు. మహిళా సాధికారత పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఆడబిడ్డ నిధి పథకం కూటమి సూపర్ సిక్స్ హామీలలో ప్రధానమైన హామీ. 19 - 59 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని టిడిపి కూటమి ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చింది. 23 నెలలు అయినప్పటికీ ఇంతవరకు ఆ హామీ అమలు చేయలేదు . ఇది ఆడబిడ్డలను నమ్మించి మోసగించడమే అవుతుంది. చిత్తశుద్ధి ఉంటే కనీసం మహానాడు లోపల నైనా, మహానాడు సందర్భంగా నైనా ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో డ్వాక్రా మహిళలకు ఐదు లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాల పథకం అమలు అయ్యేది . వడ్డీ భారం లేని కారణంగా మహిళలు మహారాణులుగా జీవించేవారు. జగన్ పాలనలో ఈ పథకాన్ని మూడు లక్షల రూపాయలకు కుదించారు. వైకాపా ప్రభుత్వ చివరి సంవత్సర కాలంలో అది కూడా అమలు కాలేదు. తాము అధికారంలోకి వస్తే డాక్రా సంఘాలకు 10 లక్షల రూపాయల వరకు వడ్డీలేని రుణాల పథకాన్ని అమలు చేస్తామని కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి.కానీ 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో అమలు చేయలేదు. 2025- 26 ఆర్థిక సంవత్సరంలో కూడా అమలు చేయలేదు. డ్వాక్రా సంఘాల మహిళలు వడ్డీ భారంతో ఆర్థికంగా చితికి పోతున్నారు. గ్రామీణ బ్యాంకులో13 శాతం వడ్డీ, మిగతా బ్యాంకుల్లో 12 శాతం వడ్డీ. వడ్డీలు చెల్లించలేక డాక్రా మహిళలు రుణగ్రస్తులవుతున్నారు . స్త్రీ శక్తి పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ పథకాన్ని పెండింగ్ బకాయిలతో సహా అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో బాలికల బంగారు భవిష్యత్తు కోసం బంగారు తల్లి పథకాన్ని అమలు చేయడం జరిగింది . ఈ పథకాన్ని తెలుగుదేశం ప్రభుత్వం, వైకాపా ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం ప్రభుత్వం అమలు చేయడం లేదు. టిడిపికి స్త్రీ శక్తి పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే బంగారు తల్లి పథకాన్ని పునరుద్ధరించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పాలనలో అమ్మహస్తం పథకం కింద తొమ్మిది రకాల సరుకులను సబ్సిడీ మీద ప్రతి కుటుంబానికి నెలనెలా అందించేది. ఈ పథకాన్ని టిడిపి, వైకాపా, కూటమి ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. తెలుగుదేశం పార్టీకి చిత్తశుద్ధి ఉంటే వెంటనే అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి కూడా మహిళా సాధికారత కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తూ ఉంది. సరోజినీ నాయుడు, అనీ బీసెంట్, ఇందిరాగాంధీ,సోనియాగాంధీ ఏఐసిసి అధ్యక్షులుగా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున శ్రీమతి ప్రతిభా పాటిల్ రాష్ట్రపతిగా, ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా, మీరా కుమార్ లోక్సభ స్పీకర్గా సేవలందించారు.కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంతో మంది మహిళలు, గవర్నర్లుగా ముఖ్యమంత్రులుగా పని చేశారు. 1993లోనే 73,74 రాజ్యాంగ సవరణ ద్వారా కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రభుత్వాల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించింది, లక్షలాదిమంది మహిళలు కార్పొరేషన్ మేయర్లుగా, మున్సిపల్ చైర్మన్లుగా, జిల్లా పరిషత్ చైర్మన్లుగా, మండల పరిషత్ అధ్యక్షురాలుగా సర్పంచులుగా ఎన్నికయ్యారున్నారు. గ్రామీణ మహిళల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం 1982 - 83 లోనే కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా డ్వాక్రా పథకాన్ని ప్రారంభించింది. పావుల వడ్డీ, సున్నా వడ్డీ పథకాలను అమలు చేసింది. విద్యా ఉద్యోగాలలో 33% మహిళలకు రిజర్వేషన్లు కల్పించింది. అమ్మ హస్తం, బంగారు తల్లి పథకాలను అమలు చేసింది అని తులసి రెడ్డి వివరించారు.

# సొసైటీ కార్యాలయానికి తాళాలు వేసి నిరసన వ్యక్తం చేసిన రైతులు.

**- లిఖిత పూర్వకంగా ఆర్జీ ఇస్తే ఉన్నతాధికారుకు నివేదిక.**

**- సొసైటీ విచారణ అధికారి కమలమ్మ**

**వేంపల్లె కదిలించే వార్త మే 22**

స్థానిక చింతలమడుగుపల్లె వ్యవసాయ సహకార సొసైటీలో దాదాపు రూ 2 కోట్లుకు పైగా అవినీతి జరిగిందని ప్రాథమిక విచారణలో తెలింది. దీంతో కడప కో అపరేటవ్ బ్యాంకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పులివెందుల కో అపరేటవ్ బ్యాంకు సబ్ డివిజనల్ అధికారినైనా కమలమ్మను విచారణకు ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం చింతలమడుగుపల్లె సొసైటీలో విచారణ చేపట్టేందుకు విచ్చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కత్తులూరు, అలిరెడ్డిపల్లె, వేంపల్లె, చింతలమడుగుపల్లెతో పాటు ఆయా గ్రామాల్లో ఉన్న రైతులు మాకుమ్మడిగా చింతలమడుగుపల్లె వ్యవసాయ సహకార సొసైటీ కార్యాలయం వద్దకు చేరుకొని విచారణ అధికారి కమలమ్మను తమకు అ న్యాయం జరిగిందని చుట్టు ముట్టారు. అలాగే కార్యాలయంకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. గతంలో చింతలమడుగుపల్లె సహకార సొసైటీలో సిఇఓగా పని చేసిన రామిరెడ్డి అవినీతికి పాల్పడినట్లు బైయారెడ్డి, ప్రసాద్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పుల్లయ్య, సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి, రామానందరెడ్డితో పాటు పలువురు రైతులు అరోపించారు. చింతలమడుగుపల్లె సొసైటీలో వివిధ రకాల రుణాలను 1400 మంది రైతులు తీసుకోన్నట్లు తెలిపారు. పంట రుణాల్లో రైతుల వద్ద నుంచి సిఇఓ రామిరెడ్డి 9 శాతం వడ్డిని వసూలు చేయాల్సి ఉండగా 12 శాతం వరకు వడ్డీలు వసూలు చేసినట్లు రైతులు అరోపించారు. 12 సంవత్సరాల నుండి సిఇఓ రామిరెడ్డి రైతుల నుండీ అధిక వడ్డీని వసూలు చేసి తన జేబులో వేసుకొంటున్నట్లు తెలిపారు. ఎస్టీ అదర్స్ రుణాల్లో కూడ అవినీతికి పాల్పడినట్లు చెప్పారు. ఒక్కోక రైతుకు సంబంధించిన రుణాల్లో రూ 15 నుండి రూ 20 వేల వరకు స్వాహా చేసినట్లు అరోపించారు. కోట్లల్లో అవినీతి చేసిన సిఇఓ రామిరెడ్డిపై ఎటువంటి చర్యలను ఉన్నతాధికారులు తీసుకోలేదని మండిపడ్డారు. విచారణ పేరుతో కాలయాపన చేయడం తప్పా సిఇఓపై చర్యలు తీసుకోక పోవడం దారుణమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు విచారణకే పరిమితం అయ్యారని రైతులు దుయ్యబట్టారు. ఇప్పటికి 5 సార్లు విచారణ చేశారని అయిన సిఇఓ చేసిన అవినీతి బయట పడలేదా అని రైతులు ప్రశ్నించారు. రుణాల వడ్డీల రెన్యువల్ చేయకుండా కోట్లు రూపాయలను వ్యవసాయ సహకార సంఘం సీఈవో రామిరెడ్డి మింగి వేయడం జరిగిందని రైతులు చెప్పారు. రైతులకు అ న్యాయం చేసిన సిఇఓ రామిరెడ్డిని ఉద్యోగం నుండి తొలగించి రైతుల నుండి దోచేసిన డబ్బులను రైతులకు ఇప్పించడంతో పాటు ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విచారణలో సిఇఓ చేసిన అవినీతి బయట పడిన అధికారులు వాటిని గొప్యంగా దాచి పెట్టడం శోచనీయమని రైతులు అరోపించారు. డబ్బులు కట్టిన రసీదులను చూపించిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్ లైన్ లో రైతులు చెల్లించిన రసీదులను తనీఖీ చేసి సిఇఓ చేసిన అవినీతి బయట పడుతుందని చెప్పారు. రైతులు బ్రతకలేక రుణాలు తీసుకొంటే రైతులకు ఇచ్చిన రుణాల్లో సిఇఓ రామిరెడ్డి అవినీతికి పాల్పడినట్లు చెప్పారు. రైతులు ఇచ్చిన కొంత డబ్బు బ్యాంకులో జమ చేసి కొంత డబ్బులు స్వాహ చేసినట్లు రైతులు తెలిపారు. అనంతరం అవినీతికి పాల్పిడిన సిఇఓ రామిరెడ్డిపై క్రిమినల్ చర్యలు తీసుకొని ఉద్యోగం నుండి తొలగించాలని విచారణ అధికారినైనా పులివెందుల కో అపరేటవ్ బ్యాంకు సబ్ డివిజనల్ అధికారి కమలమ్మకు రైతులు రాత పూర్వకంగా వినతి పత్రం అందజేశారు. దీంతో రైతులు ఇచ్చిన రాత పూర్వక వినతి పత్రాన్ని జిల్లా ఉన్నతాధికారుకు నివేదిక రూపంలో అందజేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో రైతులు వెనుతిరిగి వెళ్లి పోయారు. సిఇఓ రామిరెడ్డిపై వచ్చిన అరోపణలపై విచారణ అధికారి కమలమ్మను వివరణ కోరగా ప్రజా సమస్యల వేదికలో కత్తులూరుకు చెందిన బైయా రెడ్డి, ప్రతాప్ రెడ్డిలు చింతలమడుగుపల్లె సహకార సొసైటీ సిఇఓ రామిరెడ్డిపై పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కడప కోఅపరేటవ్ బ్యాంకు ఉన్నతాధికారులు తనకు విచారణ అధికారిగా వేయడంతో విచారణ చేసేందుకు వేంపల్లె సొసైటీ కార్యాలయంకు వచ్చినట్లు తెలిపారు. రాత పూర్వకంగా రైతులు అందరూ కలిసి వినతి పత్రం అందజేశారని చెప్పారు. విచారణలో సిఇఓ రామిరెడ్డి అవినీతికి పాల్పడినట్లు కనపడుతున్నట్లు తెలిపారు. రైతులకు న్యాయం చేసేందుకు జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక అందజేయడం జరుగుతుందని విచారణ అధికారి కమలమ్మ తెలిపారు.



## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ చేసుకోవాలి.

**- సిఐ నర్సింహులు**




వేంపల్లె కదిలించే వార్త మే 22

ప్రశాంత వాతావరణంలో ముస్లిం సోదరులు అందరూ శాంతియుతంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని సిఐ నర్సింహులు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్ లో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ జరగకుండా ముస్లిం మైనార్టీ పెద్దలు సహకరించాలని కోరారు. సామరస్య పూర్వకంగా పండుగను జరుపుకొనేలాగ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐ తాయార్ హుస్సేన్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## ఆర్జీయూకేటీ ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సులకు దరఖాస్తు ఆహ్వానం.

**- విద్యార్థులకు ముఖ్యమైన సూచన.**

**- కన్వీనర్ డా.అమరేంద్ర కుమార్ సాండ్రా.**




వేంపల్లె కదిలించే వార్త మే 22

ఎస్ ఎస్ సి పరీక్షల రీవెరిఫికేషన్, రీవాల్యుయేషన్ ఫలితాల కోసం వేచి చూడకుండా, ఆసక్తి ఉన్న విద్యార్థులు వెంటనే ఆర్జీయూకేటీ ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని కన్వీన డా.అమరేంద్ర కుమార్ సాండ్రా తెలిపారు.దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ ఈ నెల మే 30 వరకు గడువుందని తెలుపుతూ, ఒకవేళ రీవెరిఫికేషన్ లేదా రీవాల్యుయేషన్ అనంతరం మార్కుల్లో మార్పులు వచ్చినట్లయితే, ఎస్ ఎస్ సి బోర్డు అధికారికంగా అందించిన సవరించిన మార్కులను పరిగణనలోకి తీసుకొని ఎంపిక జాబితాను విడుదల చేస్తాము అన్నారు.అందువల్ల, విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా నిర్దిష్ట గడువులోపు దరఖాస్తు చేసుకోమని సూచించారు.

## వేంపల్లె, చక్రాయపేట మండలాలపై దృష్టి సాధించండి.

**- వినతి పత్రం ఇచ్చిన స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, భాస్కర్ రెడ్డి.**





వేంపల్లె కదిలించే వార్త 22కడప జిల్లా పర్యటన నిమిత్తం కడప కు విచ్చేసిన టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ ను స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, భాస్కర్ రెడ్డి ( ఎల్ బి ఆర్ ), గంగాధర్ రెడ్డిలుకడపలో ఆయన బస చేసిన ప్రదేశంలో కి వెళ్లి లోకేష్ కు బొకే ఇచ్చి మా జిల్లాకు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే వేంపల్లె మండల సమస్యల గురించి రోడ్లు, డ్రైనేజ్ కాలువలు గురించి వినతి పత్రం ఇచ్చి దానిని పరిశీలించి నిధులను కేటాయించమని కోరడం జరిగిందన్నారు. అలాగే చక్రాయపేట మండలంలోని కాలేటి వాగు అభివృద్ధికి నిధులు కేటాయించవలసిందిగా భాస్కర్ రెడ్డి కోరడం జరిగింది అని తెలిపారు.లోకేష్ వినతి పత్రాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు.

## భూసార పరీక్షలు రైతులు తప్పనిసరిగా చేసుకోవాలి

**....మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి**



కమలాపురం కదిలించే వార్త (మే 22)

భూసార పరీక్షలు రైతులు తప్పనిసరిగా చేసుకోవాలని భూసార పరీక్షల యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించి మట్టి పరీక్షల సేకరణ కమలాపురం మండల పరిధిలోని చదివిరాళ్ల గ్రామం నందు మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతిఆధ్వర్యంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు రైతుల సమక్షంలో నిర్వహించినారు. కమలాపురం మండలం నందు ఖరీఫ్ సీజన్ కు గాను భూసార పరీక్షలు నిమిత్తము 100 నమూనాల సేకరణ కొరకు మంజూరవడం జరిగినది. సమస్యాత్మక భూములు ఉన్న రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.

# నారా లోకేష్ ను ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు





**కమలాపురం కదిలించే వార్త (మే 22)**
కమలాపురం టిడిపి ఎమ్మెల్యే పుత్త.కృష్ణ చైతన్య రెడ్డి మరియు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్త. నరసింహారెడ్డి వీరి ఆధ్వర్యం లో కమలాపురం క్రాస్ రోడ్డు వద్ద విద్యా,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ రెండు రోజుల పర్యటన సందర్భంగా క్రాస్ రోడ్డు వద్ద భారీ సంఖ్యలో మండల నాయకులు , కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పార్టీ జెండాలు ఎత్తి నినాదాల తో మంత్రికి ఘన స్వాగతం పలికారు. మంత్రి లోకేష్ మార్గమధ్యంలో ఉన్న ప్రజలకు కార్యకర్తలకు అభిమానులకు ప్రతి ఒక్కరికి చేతులెత్తి నమస్కరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కమలాపురం నియోజకవర్గ మండల నాయకులకు, కార్యకర్తలకు, మహిళలకు అభిమానులకు పేరుపేరునా ఎమ్మెల్యే పుత్త.కృష్ణ చైతన్య రెడ్డి మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్త. నరసింహారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ సమక్షంలో ఘనంగా కడప నియోజకవర్గ సమన్వయ సమావేశం






**కడప మే 22 కదిలించే వార్త**



టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ కడప జిల్లా పర్యటనలో భాగంగా కడప నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో, నేతలతో భారీ సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి, అనంతపురం-హిందూపురం జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీ రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి , మంత్రి సవిత, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమావేశంలో మంత్రి నారా లోకేష్ ప్రసంగిస్తూ వైఎస్ జగన్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ రెడ్డికి 'ఛీటింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు' ఇవ్వొచ్చని, బయట ముద్దులు పెట్టి లోపల గొడ్డలి పోట్లు పొడవడం ఆయన నైజమని ఎద్దేవా చేశారు. ఆయన అద్భుత నటనకు 'భాస్కర్ అవార్డు' గ్యారంటీ అని, రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్మోహన్ రెడ్డి అని తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం మధ్య చిచ్చు పెట్టేందుకు సైకో బ్యాచ్ కుట్రలు పన్నుతోందని, నాయకులు, కార్యకర్తలు అందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.కూటమి ప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కేడర్ పైనే ఉందని స్పష్టం చేస్తూ, రానున్న "వర్చువల్ మహానాడు"ను ఘనంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, రాయలసీమ ప్రజల కల అయిన కడప స్టీల్ ప్లాంట్‌ను 2029 ఎన్నికల లోపు కమర్షియల్ ప్రొడక్షన్ ప్రారంభించేలా తానే పూర్తి బాధ్యత తీసుకుంటానని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

# 30 ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో ఎన్.సి.సి క్యాడెట్లకు అబ్స్టాకిల్ శిక్షణ

**కడప మే 22 కదిలించే వార్త**
క్యాడెట్లలో శారీరక దృఢత్వం, ధైర్యం మరియు ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ఎన్.సి.సి అబ్స్టాకిల్ శిక్షణ ఉపయోగపడుతుందని 30 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ సూర్యనారాయణమూర్తి అన్నారు. కడప నగరంలోని తెలుగు గంగ కాలనీలో నిర్వహిస్తున్న వార్షిక శిక్షణ శిబిరంలో భాగంగా క్యాడెట్లకు అబ్స్టాకిల్ శిక్షణ ఇవ్వడం జరుగుతోందని క్యాంప్ కమాండెంట్ తెలిపారు. ఈ శిక్షణ వల్ల ఎన్.సి.సి క్యాడెట్లకు సవాళ్లను ఎదుర్కొనే ధైర్యం మరియు క్లిష్ట పరిస్థితుల్లో నిర్ణయాలు తీసుకునే శక్తి అలవడుతుందని అన్నారు. ఈ శిక్షణలో ప్రతిభ కనబరిచిన క్యాడెట్లను తల సేన క్యాంపు అర్హత ఎంపికలకు పరిగణిస్తామని తెలిపారు. ఇందులో ఎంపికైన ఎన్.సి.సి క్యాడెట్లు వారి ప్రతిభ ఆధారంగా రాష్ట్రస్థాయి మరియు జాతీయస్థాయిలో నిర్వహించే తల సేన క్యాంపునకు హాజరవుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ లలిత్ బాబు, క్యాంప్ అడ్జటెంట్ కెప్టెన్ డాక్టర్ నీలయ్య, క్వార్టర్ మాస్టర్ లెఫ్టినెంట్ నాగశేషాద్రి, ట్రైనింగ్ ఆఫీసర్ కిరణ్ కుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ సురేంద్ర నాయక్, ఎన్.సి.సి అధికారులు జయచంద్ర బాబు, చిరంజీవి, శామ్యూల్, మెహబూబ్ బాషా, పరేడ్ శిక్షకులు సుబేదార్ సునీల్ కుమార్ మాలిక్, సుబేదార్ అనిల్ కుమార్, దిలీప్ పాల్,



బాలకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, అలాగే ఆఫీస్ సూపరింటెండెంట్ సరస్వతి, మల్లేశ్వరి, గుణశేఖర్, పుష్పరాజ్, రాజగోపాల్ రెడ్డి, శివప్రసాద్, గౌస్ బాషా, అంకయ్య మరియు సీనియర్ క్యాడెట్ దిలీప్, కాసిఫ్, ఖుషి మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు.....

**- సిపిఐ, కౌలు రైతు**

**- సంఘం కడప జిల్లా జనరల్ సెక్రటరీ వై.వి. సుదర్శన్ రెడ్డి**


**కడప మే 22 కదిలించే వార్త** ఐటీ శాఖ, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ కొండా పురం మండల పర్యటనలో భాగంగాముందస్తుగా సిపిఐ, ఏఐటీయూసీ రైతు సంఘం నాయకులను తెల్లవారుజామున 5 గంటలకు అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగింది కొండాపురం మండలంలో ఉన్న గండికోట ప్రాజెక్ట్ ముంపు వాసుల సమస్యలు పరిష్కరించాలని ఒక వినతిపత్రం తయారు చేసుకోవడం జరిగింది ఎందుకంటే ప్రాజెక్టు 2016 నుంచి ఇప్పటివరకు కొన్ని లక్షల మందికి తాగు సాగు నీరు ఇవ్వడానికి ఇక్కడ ఉన్న 22 గ్రామాల వారు తమ భూములను గృహాలను సర్వము కోల్పోయిన వారికి ఇంతవరకు ఎన్నో వందల మందికి పునరావసం కల్పించకుండా ఉపాధి కల్పించకుండా గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం రెండు ఇబ్బంది పెడుతున్నారు అటువంటి సందర్భంలో ఎన్నో వినతి పత్రాలు ఇచ్చాము నిరాహార దీక్షలు చేశాం ప్రభుత్వం ఇప్పటికైనా స్పందిస్తారని లోకేష్ బాబు కి ఇవ్వాలని ఉన్న సమయంలో ఇలా అక్రమ అరెస్టులు చేయడం దారుణం ఈ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే గండికోట ప్రాజెక్టు ముంపు వాసుల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూడాలని లేకుంటే ముందు ముందు ముంపువాసులతో కలసి ధర్నాలు నిర్వహిస్తామని సంఘం కడప జిల్లా జనరల్ సెక్రటరీ




తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి పి. వెంకట రమణ, సిపిఐ మండలకార్యదర్శి మనోహర్ బాబు ఏఐటియుసి మండల అధ్యక్షులు టి సుబ్బారావు మా నలుగురిని అక్రమంగా అరెస్ట్ చేసినారు.

# తిరుచానూరు ఫ్లై ఓవర్ నుండి దామినేడు వరకు గల జాతీయ రహదారి పనుల్లో భాగంగా డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి రూరల్ కదిలించే వార్త 22 మే**
తిరుపతిలో కలెక్టరేట్ కార్యాలయంలో తిరుచానూరు ఫ్లై ఓవర్ నుండి దామినేడు వరకు గల జాతీయ రహదారి పనుల్లో భాగంగా డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనీ జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జాతీయ రహదారి -71 విస్తరణ పనుల్లో భాగంగా తిరుపతి రూరల్ మండలం సి మల్లవరం క్రాస్ నుండి దామినేడు హౌసింగ్ కాలనీ వరకు గల ప్రధాన సమస్య అయిన పేరూరు సప్లై ఛానల్ నిర్మాణశీ రామానుజ పల్లి జాతీయ రహదారి నందు గల కాలనీ డ్రైనేజీ సమస్య, తిరుచానూరు ఫ్లైఓవర్ వద్ద నుండి దామినేడు హౌసింగ్ కాలనీ వరకు గల డ్రైనేజీ సమస్యపై ఆర్డబ్ల్యూఎస్, జిల్లా పంచాయతీ, మున్సిపల్ కార్పొరేషన్, తుడా, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ, జిల్లా పంచాయతీ అధికారులను డ్రైనేజీ సమస్యల పరిష్కారం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వారంలోపు పంపాలని తెలిపారు. ప్రధానంగా జాతీయ రహదారి వెంబడి నివాసం ఉన్న స్థానికులకు డ్రైనేజ్ సమస్య ఉందని, జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా దీర్ఘకాలిక పరిష్కార దిశగా పనులను పూర్తి చేయుటకు నిధులను మందులు చేయడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారి వెంబడి నివాసం ఉన్న స్థానికులు పక్కా డ్రైనేజ్ సమస్య లేక జిల్లా కలెక్టర్ పలుమార్లు విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ నరేంద్ర కుమార్, జిల్లా పంచాయతీ అధికారిని సుశీలాదేవి, ఇరిగేషన్ ఈ ఈ వెంకటేశ్వర ప్రసాద్, తుడా ఎస్ ఈ రవీంద్ర, కార్పొరేషన్ ఎస్ ఈ శ్యాంసుందర్.. తదితరులు పాల్గొన్నారు.



# డిలిమిటేషన్ పై అభ్యంతరం వ్యక్తం

**- 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ చైతన్య**



కడప మే 22 కదిలించే వార్త
ఇటీవల చేపట్టిన డీలిమిటేషన్లో, ఎస్సీ కాలనికి చెందిన డోర్ నంబర్లు 34/1 నుండి 34/207-1 ను పాతకడప 1వ డివిజన్ నుంచి 12వ డివిజన్ పరిధిలోకి మార్చిన విషయంపై 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఇసుకపల్లి చైతన్య అభ్యంతర వ్యక్తం చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమా ప్రధాన అభ్యంతరాలు డీలిమిటేషన్ తూర్పు-దక్షిణ-పడమర దిశలపై ఆధారపడి చేపట్టాలి. ఉత్తర దిక్కు నుంచి ప్రారంభించి, సవ్య దిశలో నగర డివిజన్లు విభజించాలి. అయితే, ఈ నిబంధనలకు విరుద్ధంగా, 1వ డివిజన్ను అసంబద్ధంగా ఏర్పాటు చేశారు. వాటర్ గండి మోడమీదిపల్లి, పాతకడప ప్రాంతాల్లో నగరం చివరి డివిజన్లలో ఉండాల్సిన పాలెం పల్లిని కలిపారు, ఇది పౌరులకు అన్యాయం.ఎస్సీ కాలనీ భౌగోళికంగా, సామాజికంగా, పరిపాలనా పరంగా పాతకడప 1వ డివిజన్కు సహజమైన భాగం.12వ డివిజన్ ఈ ప్రాంతానికి చాలా దూరంగా ఉండటం వల్ల ప్రజలకు ప్రభుత్వ సేవలు పొందడం, ఫిర్యాదులు సమర్పించడం వంటి అంశాల్లో తీవ్ర ఇబ్బందులు కలుగుతాయన్నారు.ఎస్సీ కాలనీ ఎన్నో సంవత్సరాలుగా 1వ డివిజన్ పరిధిలో ఉండటం వల్ల 12వ డివిజన్కి మార్పు ప్రజల ప్రయోజనాలకు విరుద్ధం. అందువల్ల, ఎస్సీ కాలనీ (డోర్ నంబర్లు 34/1--34/207-1) ను తిరిగి పాతకడప 1వ డివిజన్కు పునఃకేటాయించ వలసిందిగా వినమ్ర విన్నపం. కాబట్టి, పై అంశాలను గౌరవపూర్వకంగా పరిశీలించి, ప్రజలకు అనుకూలంగా తగిన మార్పులు చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

# ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ దోపిడీపై ఆగ్రహం.

**- దుడం రెడ్డి బాబు**



కడప మే 22 కదిలించే వార్త ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసి ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూడం రెడ్డి బాబు పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్‌లో జరుగుతున్న పుస్తకాల దోపిడీ, ఫీజుల భారం, తల్లిదండ్రులపై ఒత్తిళ్ల గురించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.స్కూల్ ఓపెనింగ్‌కు ముందే ఈ బుక్స్ కొనాలి తర్వాత దొరకవు అంటూ తల్లిదండ్రులను బలవంతపెడుతున్నారని ప్రధాన ఆరోపణలు.ప్రభుత్వ పుస్తకాలు ఉన్నప్పటికీ, ప్రైవేట్ పబ్లికేషన్స్ బుక్స్‌ను తప్పనిసరిగా కొనిపిస్తున్నారు.నోట్‌బుక్స్, యూనిఫాంలు, ఇతర వస్తువులు కూడా స్కూల్స్ ద్వారానే కొనాలని ఒత్తిడి చేస్తున్నారు.మధ్యతరగతి కుటుంబాలపై భారీ ఆర్థిక భారం పడుతోంది.ఏ స్కూల్‌లో కూడా బుక్స్ అమ్మకూడదని ప్రభుత్వం లెటర్ ఇచ్చినా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదని మండిపడ్డారు.ప్రభుత్వం స్టేట్‌మెంట్లు ఇవ్వడం మాత్రమే కాదు. కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్స్‌పై స్పెషల్ తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ విద్యా కమిషనర్, జిల్లా డిఈఓ లను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. "ప్రతి స్కూల్లో పుస్తకాల అమ్మకాలు బహిరంగంగా జరుగుతున్నా... ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు?" అని నిలదీస్తుప్రజల డిమాండ్ చేశారు. ప్రతి స్కూల్‌పై తనిఖీలు చేయాలి బలవంతపు బుక్స్ అమ్మకాలు నిలిపివేయాలి తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించాలి. నిబంధనలు అతిక్రమించిన స్కూల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ డా.నారెడ్డి తులసి రెడ్డి తో ఎన్ ఎస్ యు ఐ సభ్యులు ఇనామ్ భేటీ.



కడప మే 22 కదిలించే వార్త
కడప జిల్లా, వేంపల్లి మండలంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ డా.నారెడ్డి తులసి రెడ్డి తో ఎన్ ఎస్ యు ఐ ఎన్నికల నేపథ్యంలో కడప నగర ఎన్ ఎస్ యు ఐ సభ్యులు ఇనామ్ కడప జిల్లా నుంచి పోటీ చేయబోతున్నారని, దీంతో పార్టీ బలోపితం అవుతుందని కోరారు. గత 30 సంవత్సరాలుగా పార్టీ బలోపితం కోసం కృషి చేసి నాయకులు తులసి రెడ్డి అందుకే అయన మద్దతుతో కాంగ్రెస్ పార్టీలో పైకి రావడం గొప్ప అవకాశం అని వెల్లడించారు.

# ఈనెల 24న రాయలసీమ రీజనల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ 2026

**- మేనేజింగ్ డైరెక్టర్ ఏ. రామిరెడ్డి**




కడప మే 22 కదిలించే వార్త
ఈనెల 24న రాయలసీమ రీజినల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ 2026 ను స్థానిక విష్ణుప్రియ కళ్యాణమండపంలో నిర్వహిస్తున్నట్లు కడప ఆర్ఆర్ కెరీర్ సొల్యూషన్స్ ఎండి ఏ. రామిరెడ్డి వెల్లడించారు. కడప ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24న ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ ఫెయిర్ నిర్వహిస్తున్నామన్నారు. ఇంటర్, డిప్లమా, డిగ్రీ పూర్తి చేసుకున్న తర్వాత విద్యార్థుల కు ఎటువంటి ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని తెలుసుకోవచ్చన్నారు. ఈ ఫెయిర్ లో దేశంలోని 100కు పైగా యూనివర్సిటీలు పాల్గొంటున్నాయన్నారు. ఏ కోర్సులు తీసుకోవాలి, ఏ కోర్సులు తీసుకుంటే ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి, ఆ కోర్సులకు లభించే స్కాలర్షిప్పుల వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ఎటువంటి ప్రవేశ రుసుము చెల్లించకుండా ఉచితంగా ఎడ్యుకేషన్ ఫెయిర్ లో పాల్గొనవచ్చని తెలిపారు.


# మంత్రి నారా లోకేష్ దృష్టికి ప్రజా సమస్యలు.

**- సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ, గుడి అభివృద్ధికి నిధులు కోరిన వెంకటసుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి.**



వేంపల్లె కదిలించే వార్త మే 22
కడప జిల్లా పర్యటనలో భాగంగా గురువారం రాత్రి ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్‌ను దేశం వెంకటసుబ్బారెడ్డి, మల్లంగి భాస్కర్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేంపల్లె మండల పరిధికి సంబంధించిన ప్రజా సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించాలని వారు మంత్రిని కోరారు. అలాగే గిడ్డంగివారిపల్లె గ్రామంలోని దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంతో పాటు గ్రామానికి రహదారుల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా నారా లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసి, అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు వెంకటసుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డిలు పేర్కొన్నారు.

# కమల్ అమృత్ వాణి-143



ధైర్యవంతో నరః కష్టాన్ సులభేనాతివర్తతే ।
భయబద్ధమనాః పుంసాం పథో నైవ ప్రకాశతే ॥
తాత్పర్యం.
ధైర్యం ఉన్నవాడు కష్టాలను జయిస్తాడు.భయం మనసును బలహీనపరుస్తుంది.సాహసం అవకాశాలను తెస్తుంది.
ధైర్యం విజయానికి మొదటి అడుగు.అధైర్యం,భయం అభివృద్ధిని ఆపుతాయి. నమ్మకంతో ముందుకు సాగాలి.
పరీక్షలే మన బలాన్ని తెలియజేస్తాయి.
ధైర్యమే జీవన విజయానికి శక్తి.
-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## దేవుడి భూములు అమ్మకం తో సంపద సృష్టించడమా

### - రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న సంపద సృష్టికర్త చంద్రబాబు

### - వైసిపి ఎస్ ఈ సి సభ్యుడు

### - సత్య సాయినాథ్ శర్మ



కమలాపురం కసించే వార్త (మే22)

రాష్ట్రంలో సంపద సృష్టించడం అంటే దేవుడు భూములు అమ్మకానికి అనుమతులు ఇవ్వడమేనా అని వైసీపీ రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తీరును ఎద్దేవా చేశారు.కమలాపురంలో శుక్రవారం సాయంత్రం ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఉన్న కమలాపురం నియోజకవర్గం లోని పుష్పగిరి మఠానికి చెందిన భూములను విక్రయానికి ఆమోదం తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఇందుకు ప్రత్యక్ష నిదర్శన మన్నారు తాను రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయనని సంపద సృష్టించి రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తానని మోసపూరిత వాగ్దానాలు చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన తర్వాత సంపద సృష్టించడం కోసం దేవుడు భూములు అమ్మకానికి పెట్టడం హాస్యాస్పదంగా ఆయన పేర్కొన్నారు .చంద్రబాబు నాయుడు కుటుంబానికి సంబంధించిన హెరిటేజ్ భూములను అమ్మి ఆ భూముల్లో వచ్చే ఆదాయాన్ని రాష్ట్ర ఖజానాకు బదిలీ చేస్తే కొంతమేర సంపద సృష్టించిన వార వుతారన్నారు.తమ సొంత ఆస్తులను పక్కనపెట్టి దేవుడి ఆస్తులు ఆమ్మి సంపద సృష్టించినామని చంకలు గుద్దుకోవడం 16 సంవత్సరాల ముఖ్యమంత్రిగా అనుభవం ఉన్న ఒక చంద్రబాబుకే చెల్లునన్నారు.తాను ఒక గొప్ప ఆర్థిక మేధావినని తన విజినరీ రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని తనకు ఓటు వేయకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందని తన మోసపూరిత మాటలతో ప్రజలను నమ్మించి ఓట్లు దండుకున్న చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి పాలకులు చివరకు దేవుడి భూములను సైతం విక్రయించి పబ్బం గడుపుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు చాలా విచారకరమన్నారు అధికారం ఉందని అహంకారంగా ప్రవర్తిస్తూ దేవుడికి ద్రోహం చేస్తే కూటమి పాలకులు శంకరగిరి మాన్యాలు పట్టక తప్పవన్నారు.పుష్పగిరి మఠానికి చెందిన భూములు అన్యక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి అమ్మకానికి ఉత్తర్వులు ఇవ్వడం కూటమి ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరచి దేవుడి భూముల అమ్మకానికి ఇచ్చిన ఉత్తర్వులను రద్దుచేసి దేవుడి ఆస్తులను కాపాడాలని కోరారు.

## బిజెపి మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్పకు సన్మానం. బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్



తిరుపతి కదిలించే వార్త 22 మే

తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుపతికి విచ్చేసిన కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్పను బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి పద్మావతి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం యడ్యూరప్ప ను ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం కల్పించాలని ఈ సందర్భంగా నాయకులకు యడ్యూరప్ప సూచించారు. ఈ కార్యక్రమంలోబిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు గుండాల గోపీనాథ్, బిజెపి తిరుపతి నార్త్ మండల అధ్యక్షుడు లోక ప్రభాకర్ నాయుడు, బిజెపి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎస్ మస్తాన్, బిజెపి రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యులు అరుణ్ రాయల్, బిజెపి నాయకులు మిట్టపల్లి బ్రహ్మానంద రెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అలిపిరి పరిసరాల్లో ఫుట్ పాత్ లపై దుకాణాలు తొలగించండి.

### - డిప్యూటీ కమిషనర్ అమరయ్య.



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 22 మే

తిరుపతిలోఅలిపిరి పరిసరాల్లో భక్తులకు, వాహన చోదకులకు ఇబ్బందికరంగా ఫుట్ పాత్ లపై ఉన్న దుకాణాలను తొలగించాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య అధికారులు, వ్యాపారస్థులకు సూచించారు. భక్తులు, వాహన చోదకుల పిర్యాదు మేరకు ఏ ఎస్పీ రవి మనోహరాచారి, పోలీస్, నగరపాలక సంస్థ అధికారులతో కలసి అలిపిరి పరిసర ప్రాంతాల్లో ఫుట్ పాత్ పై ఉన్న వ్యాపారస్థులతో మాట్లాడారు. ఫుట్ పాత్ పై వ్యాపారాలు చేయడం వలన ప్రజలతో పాటు భక్తులకు తీవ్ర ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. అలాగే టిఫిన్ షాప్, దుకాణాల వ్యర్థాలు జూ పార్కు రోడ్డు పక్కనే వేయడంతో వన్యమృగాలు వస్తున్నాయని తెలిపారు. కావున ఇక్కడ ఇబ్బందికరంగా ఉన్న దుకాణాలను ఇక్కడ నుండి తొలగించాలని, లేకుంటే మేమే తొలగించడం జరిగితుందని హెచ్చరించారు. డిప్యూటీ కమిషనర్ వెంట డి ఎస్పీ లు కొండయ్య నాయుడు, భక్తవత్సలం, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, సి ఐ లు రామ కృష్ణ, రామ్ కిషోర్, ఏసీపీ పార్వతి ప్రియ, పోలీస్, హెల్త్, పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది ఉన్నారు.

## ఈవీఎంల సహాయంతో గెలిచిన మీరు జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదు

### - చెప్పిన మాట చెప్పినట్టుగా సంక్షేమం అభివృద్ధి అందించిన ఘనత జగన్ రెడ్డి దే

### - అరాచకం ఆర్భాటాలే కూటమి ప్రభుత్వ విధానాలు

### - కడప జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సర్వోత్తమ్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త మే 22

మూడు పార్టీలు ఏకమై ఈవీఎంల సహాయంతో గెలిచిన మీరు జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదని, చెప్పిన మాట చెప్పినట్టుగా సంక్షేమం మరియు అభివృద్ధి అందించిన ఘనత జగన్ రెడ్డి దే అని, అరాచకం మరియు ఆర్భాటాలే కూటమి ప్రభుత్వ విధానాలని కడప జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సర్వోత్తమ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో కడప జిల్లా పర్యటనలో భాగంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జగన్మోహన్ రెడ్డి పై చేసినటువంటి వ్యాఖ్యలపై ఆయన మండిపడుతూ దేశంలోనే అత్యంత శక్తివంతురాలైన సోనియా గాంధీని ఎదిరించి బై ఎలక్షన్లలో తనతో వచ్చిన ఎమ్మెల్యేలను గెలిపించుకొని ప్రతిపక్ష పార్టీ అయినటువంటి తెలుగుదేశాన్ని మూడో దిగజార్చిన ఘనత జగన్ రెడ్డి దేనని, సంక్షేమాన్ని అందించామంటున్నా నారా లోకేష్ సమావేశాల్లో కాకుండా గణాంకాలలో వాటిని నిరూపించాలని, ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను పవిత్రంగా భావించి వాటిని అమలు చేశారని సంక్షేమం అంటే జగన్మోహన్ రెడ్డి అని అమ్మ ఒడి, నాడు నేడు, ఆరోగ్యశ్రీ విస్తరణ జగన్మోహన్ రెడ్డికే సాధ్యమైందని, సింగిల్ గా పోటీ చేసే సత్తా లేక గుంపుగా వచ్చే మీరెక్కడ సింగిల్ గా పోటీ చేసి 58% ఓటింగ్ శాతంతో అధికారాన్ని పొందిన జగన్మోహన్ రెడ్డికి చాలా తేడా ఉన్నదని ఇకపోతే ఉద్యోగ అవకాశాలు అంటున్న నారా లోకేష్ వైకాపా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 1,75,000 సచివాలయ ఉద్యోగస్తులు మరియు రెండు లక్షల మంది వాలంటీర్లకు ఉపాధి అవకాశాలు కల్పించారని జీతాలు పెంచుతామంటూ అధికారంలోకి వచ్చిన మీరు వారందరి ఉపాధి అవకాశాలను తొలగించి వారి జీవిత అంధకారానికి దోహదమయ్యారని, సొంతంగా పార్టీ పెట్టి అధికారం చేజిక్కించుకున్న జగన్మోహన్ రెడ్డికి మీ తాత ఎన్టీఆర్ నుండి పార్టీని లాగేసుకున్న చంద్రబాబుకి చాలా తేడా కలదని, ఏదిఏమైనాప్పటికీ జగన్మోహన్ రెడ్డిని బెదిరించే ప్రయత్నం నారా లోకేష్ మరియు వారి పార్టీ సభ్యులు విరమించుకొని ప్రజా సంక్షేమపై దృష్టి పెడితే బాగుంటుందని లేనిపక్షంలో రానున్న ఎన్నికలలో ప్రజలు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హితువు పలికారు.

## మాటలకే పరిమితమైన "ఆపరేషన్ స్వర్ణ".. స్వర్ణముఖి నదిని కాపాడే నాధుడే లేడా..?

తిరుపతి రూరల్ కదిలించే వార్త 22

మే తిరుపతిలో పరిసర ప్రాంతాల జీవనాడిగా భావించే స్వర్ణముఖి నది రోజురోజుకు అక్రమ ఆక్రమణలు, నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌తో కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంటోంది. "ఆపరేషన్ స్వర్ణ" పేరుతో భారీ ప్రకటనలు చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నదిని పరిరక్షిస్తామని చెప్పిన అధికారులు ఇప్పుడు జరుగుతున్న అక్రమాలపై చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

స్వర్ణముఖి నదిలో నిర్మాణ వ్యర్థాల మాఫియా ఎవరి అండతో..

పాత భవనాల కూల్చివేతల నుంచి వస్తున్న కాంక్రీట్, మట్టి, రాళ్లు, చెత్తను రాత్రివేళల్లో నేరుగా స్వర్ణముఖి నదిలో పడేస్తున్న ఘటనలు పలుచోట్ల కనిపిస్తున్నాయి. ఇది నది సహజ ప్రవాహాన్ని పూర్తిగా దెబ్బతీస్తోంది. ఇంత బహిరంగంగా జరుగుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్న ప్రజల్లో వ్యక్తమవుతోంది.

ఆపరేషన్ స్వర్ణ కేవలం మీడియా ప్రకటనలకే పరిమితమైందా..

"స్వర్ణముఖి పరిరక్షణ" పేరుతో సమావేశాలు, ఫొటో సెషన్లు, ప్రకటనలు పెద్దఎత్తున జరిగాయి. కానీ క్షేత్ర స్థాయిలో మార్పు కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. అక్రమంగా ప్లాట్లు వేయడం, మట్టితో నది పూడ్చివేతలు కొనసాగుతున్నా కఠిన చర్యలు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నిస్తున్నారు.

వార్తల్లో వచ్చినా స్పందించని అధికారులు ఎందుకు..?

స్వర్ణముఖి నదిలో అక్రమ ప్లాట్లు, ఆక్రమణలు, వ్యర్థాల డంపింగ్‌పై పలుమార్లు వార్తా పత్రికల్లో కథనాలు వచ్చినా సంబంధిత శాఖలు స్పందించకపోవడం చర్చనీయాంశమైంది. మీడియాలో బయటపడిన తర్వాత కూడా పరిశీలన లేకపోవడం వెనుక కారణాలేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

స్వర్ణముఖి నదిని పూడ్చేస్తే భవిష్యత్ తరాల పరిస్థితి ఏమిటి..?

నది సహజ ప్రవాహం దెబ్బతింటే భూగర్భ జలాలు తగ్గిపోవడంతో పాటు వరదల ప్రమాదం కూడా పెరిగే అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. నేడు నిర్లక్ష్యం చేస్తే రేపు తిరుపతి పరిసర ప్రాంతాలు తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొనే పరిస్థితి రావచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది.

అక్రమ ప్లాట్లపై ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదు చేశారు..?

నది పరివాహక ప్రాంతాల్లో అక్రమంగా ప్లాట్లు వేస్తున్న వారిపై ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదు చేశారో అధికారులు ప్రజలకు వెల్లడించాలన్న డిమాండ్ వినిపిస్తోంది. అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన దాఖలాలు ఎందుకు కనిపించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.



సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఎందుకు కనిపించడం లేదు..?

రెవెన్యూ, తుడా, ఇరిగేషన్, మున్సిపల్ శాఖలు పరస్పరం బాధ్యతలు నెట్టుకుంటున్నాయే తప్ప క్షేత్రస్థాయిలో సంయుక్త చర్యలు కనిపించడం లేదని విమర్శలు వస్తున్నాయి. నది పరిరక్షణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తారా లేదా అన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది.

నది పరివాహక ప్రాంతాల్లో అక్రమ లేఅవుట్లకు అనుమతులు ఎవరు ఇస్తున్నారు..?

స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, అక్కడి భూముల స్వభావంపై సరైన పరిశీలన జరుగుతోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నది ప్రాంతాలను సైతం ప్లాట్లుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

పర్యావరణ నిబంధనలు కేవలం పుస్తకాలకే పరిమితమా..?

పర్యావరణ పరిరక్షణ పేరుతో అనేక చట్టాలు, నిబంధనలు ఉన్నప్పటికీ అవి క్షేత్రస్థాయిలో అమలవుతున్న దాఖలాలు కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు.స్వర్ణముఖి పరిరక్షణపై ప్రభుత్వం వైఖరి ఏమిటి..?

ఒకవైపు పర్యావరణ పరిరక్షణపై పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూనే, మరోవైపు స్వర్ణముఖి నదిలో జరుగుతున్న అక్రమాలపై మౌనం పాటించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వం ప్రకటించిన "ఆపరేషన్ స్వర్ణ" నిజంగా అమలవుతుందా లేక ప్రకటనలకే పరిమితమవుతుందా అన్నది ప్రజలు గమనిస్తున్నారు.

## ఈ నెల 24 న ఖ్వాజ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష -- 2026 నిర్వహణ

### - ప్రశాంత వాతావరణం లో పరీక్ష నిర్వహణకు పగడ్బందీగా ఏర్పాట్లు పూర్తి

### - మాస్ కాపీ చేస్తే కఠిన చర్యలు

### - ఈ -- అడ్మిట్ కార్డు లేనిదే అభ్యర్థులు పరీక్షా హాలు లోనికి అనుమతించబడరు

### - పరీక్షా సమయానికి అర్ధ గంట ముందు వరకు పరీక్షా హాలులోకి అభ్యర్థులకు అనుమతి

### - జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 22 మే

తిరుపతిలో ఈ నెల 24న జరగనున్న ఖ్వాజ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష--2026 ను ప్రశాంత వాతావరణం లో నిర్వహించడానికి పగడ్బంది ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఖ్వాజ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష--2026 నిర్వహణ పై అసిస్టెంట్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్లు, లైసన్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 24న ఆదివారం ఖ్వాజ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష -- 2026 నిర్వహించాం జరుగుతుందని, ఈ పరీక్షలకు జిల్లాలోని 10 పరీక్షా కేంద్రాలలో 5,096 మంది అభ్యర్థులు హాజరుకానున్నారన్నారు. పేపర్--1 ఉదయం 09:30 గంటల నుండి 11:30 గంటల వరకు, పేపర్--2 మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 04:30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్షా సమయానికి అర్ధగంట ముందు వరకు అభ్యర్థులను పరీక్షా హాలు లోకి అనుమతించడం జరుగుతుందన్నారు. పరీక్షా సమయాలలో జామర్ లు వినియోగించడం జరుగుతుందని, మాస్ కాపీయింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షలు జరుగె సమయం లో పరీక్షా కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించారు. ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా గుర్తింపు కార్డు తీసుకురావాలని, లేకపోతే పరీక్షా కేంద్రంలో ప్రవేశం ఇవ్వబడదని సూచించారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్‌లు, వైర్లెస్ హెడ్‌సెట్స్ వంటి వస్తువులు అనుమతించబడవన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు, త్రాగునీరు, టాయిలెట్స్ సక్రమంగా ఉండేలా సంబంధిత శాఖలు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అభ్యర్థుల సౌకర్యార్థం సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టిసి వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రముల వివరాలు:

1. శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల, టిటిడి, వెస్ట్ చర్చ్ రోడ్, బాలాజీ కాలనీ, తిరుపతి.
2. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ & పి.జి. కళాశాల, (వింగ్-'ఏ'), శ్రీ.ఎకి ఎదురుగా విశ్వవిద్యాలయం, శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ దగ్గర, తిరుపతి
3. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ & పి.జి. కళాశాల, (వింగ్-'దీ'), శ్రీ.ఎకి ఎదురుగా విశ్వవిద్యాలయం, శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ దగ్గర, తిరుపతి.
4. ఎస్.వి. ఆర్ట్స్ కాలేజ్, (టి.టి.డి.), (వింగ్-'ఏ'), బాలాజీ కాలనీ సమీపంలో, తిరుపతి.
5. ఎస్.వి. ఆర్ట్స్ కాలేజ్, (టి.టి.డి.), (వింగ్-'దీ'), బాలాజీ కాలనీ సమీపంలో, తిరుపతి.
6. ఎస్.వి. యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, ప్రకాశం భవన్, తారకరామ స్టేడియం దగ్గర, శ్రీ.ఎ యూనివర్శిటీ, తిరుపతి.
7. S.V.U కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, S.V విశ్వవిద్యాలయం, తిరుపతి చంద్రగిరి మెయిన్ రోడ్, తిరుపతి.
8. SGS ఆర్ట్స్ కాలేజ్, వింగ్- ఏ, కేశవాయనగుంట, శ్రీనివాస అళ్యాణమండపం దగ్గర, తిరుపతి.
9. SGS ఆర్ట్స్ కాలేజ్, వింగ్- దీ, కేశవాయనగుంట, శ్రీనివాస అళ్యాణమండపం దగ్గర, తిరుపతి.
10. శ్రీ గోవిందరాజ స్వామి ఉన్నత పాఠశాల, టి.టి.డి పరిపాలనా భవనం ఎదురుగా, కె.టి. రోడ్, తిరుపతి

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, ఖ్వాజ రాఎంవతీజవతీ న్యూఢిల్లీ జితేందర్ శర్మ, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, సెక్షన్ అధికారి, ఇతర సంబందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ SIR భాగంగా కొత్త ఓటర్ల జాబితా నమోదు పక్రియ నాణ్యత ఉండాలి

### - రేషనలైజేషన్ పోలింగ్ స్టేషన్ పక్కగా ఉండాలి

### - ప్రతి ఇంటింటి వెళ్లి ఫారం ఇవ్వాలి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 22 మే

తిరుపతిలో కలెక్టరేట్ కార్యాలయంలో ఎలక్షన్ కమిషనర్ వారి ఆదేశాలు మేరకు జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమం నాణ్యతగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులు ను ఆదేశించారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, డిఆర్ఓ నరసింహులు తో కలిసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ా×=) పై కు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ఎలక్షన్ కమిషనర్ వారి ఆదేశాలు మేరకు జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ా×=) ప్రతి ఇంటింటి వెళ్లి వఅబఎబతీఫ్అశీఅ ఫారం ఇవ్వాలన్నారు. బి ఎల్ ఓ లకు ఈ ఆర్ ఓ లు నుంచి శిక్షణ కార్యక్రమం జూన్ 5 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు ఉంటుందన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాను జూలై 21వ తేదీన ప్రచురించడం జరుగుతుందన్నారు. జూలై 21వ తేదీ నుంచి ఆగస్టు 8 వ తేదీ వరకు చేర్పులు మరియు మార్పులు ఉంటాయన్నారు. వచ్చిన మార్పులు చేర్పులు చేయుటకు జూలై 21వ తేదీ నుంచి సెప్టెంబర్ 18వ తేదీ వరకు సమయం ఉందన్నారు. తుది ఓటర్ల జాబితా ఆగస్టు 22 వ తేదీన ప్రచురించడం జరుగుతుందన్నారు. జిల్లాలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి SIR కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.

## తిరుమల శ్రీవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





అనంతపురం, కదిలించే వార్త, మే 22 :

కుటుంబ సభ్యులతో కలిసి వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందిస్వామి వారి కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్షిస్తున్నా.. ఎమ్మెల్యే దగ్గుపాటి సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని స్వామి వారిని కోరుకున్న..ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## చేనేతలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించండి

### - అనంతపురం పర్యటనలో ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు వినతి





**పత్రశీ అందజేసిన అనంతపురం జిల్లా చేనేత కులాల ఐక్యవేదిక నాయకులు**

అనంతపురం, కదిలించే వార్త, మే 22 :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేనేత కులాల వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్రకు అనంతపురం జిల్లా చేనేత కులాల ఐక్యవేదిక అధ్యక్షులు ఆర్. మహాదేవ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీనరసింహులు, బోనాల మారుతి గోవింద ప్రసాద్, దేవరకొండ నరసింహులు, జక్కా వెంకట్రామయ్య, బండా రాజప్పలు వినతి పత్రశీ అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మంత్రి దృష్టికి చేనేతల సమస్యలను తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వం బీసీలకు అండగా నిలవడం కృతజ్ఞతలు తెలియజేస్తున్నామనీ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి చేనేత కులాలకు ఎక్కువ సీట్లు ఇచ్చి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని వినతి పత్రశీ అందజేశారు.

## ఉపాధి హామీ కూలీలలో మహిళలు, చిన్న పిల్లల భద్రతపై అవగాహన



పెద్దవడగూరు మండల, కదిలించే వార్త, మే 22 :

పెద్దవడగూరు మండల పరిధిలోని భీమునిపల్లి, రావలుడికి గ్రామాలలో ఎస్సై ఆంజనేయులు ఈరోజు విస్తృతంగా పర్యటించి ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ (వీచీ=జు+ూ) పనులు జరుగుతున్న ప్రదేశాలకు ఆయన స్వయంగా వెళ్లారు. అక్కడ పనుల్లో నిమగ్నమై ఉన్న ఉపాధి కూలీలను కలిసి, వారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ రోజువారీ పనుల నిమిత్తం ఉపాధి హామీ క్షేత్రాలకు వచ్చే మహిళా కూలీలు, వారి వెంట వచ్చే చిన్న పిల్లల రక్షణ మరియు భద్రత అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఆధునిక నేరాలు, సాంకేతికతపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. మహిళా కూలీలందరూ తమ మొబైల్ ఫోన్లలో 'శక్తి యాప్' (గ్రాష్టుగ్నేఅ ాజూజూ) ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఆపద సమయంలో ఈ యాప్ మహిళలకు రక్షణ కవచంలా పనిచేస్తుందని వివరించారు. అలాగే మహిళల భద్రత, హక్కుల కోసం ప్రభుత్వం అందిస్తున్న 'స్త్రీ రక్ష పోర్టల్' (గ్తీవవ ఝనెంప్ష్ఘు ాశీత్ఖీశ్రీ) గురించిన వివరాలను కూలీలకు అవగాహన పరిచారు.ఎలాంటి ఆపద లేదా అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే 'డైల్ 100' లేదా జాతీయ అత్యవసర నంబర్ '112' కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చని తెలిపారు. చిన్నపిల్లల భద్రత పట్ల తల్లిదండ్రులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని హెచ్చరిస్తూ, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే '1098' చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. పిల్లలను పనులకు కాకుండా బడులకు పంపాలని పిలుపునిచ్చారు.యువత, విద్యార్థులు గంజాయి వంటి మత్తుపదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. గ్రామాల్లో గంజాయి విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు ఉంటాయని, సమాచారం తెలిస్తే పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రస్తుత రోజుల్లో ఫోన్ల ద్వారా జరుగుతున్న సైబర్ మోసాల పట్ల కూలీలు జాగ్రత్తగా ఉండాలన్నారు. గుర్తుతెలియని లింకులు నొక్కవద్దని, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురై డబ్బులు పోగొట్టుకుంటే, వెంటనే '1930' నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు (ఫీల్డ్ అసిస్టెంట్లు), మేట్లు, భీమునిపల్లి, రావలుడికి గ్రామాలకు చెందిన పలువురు మహిళా ఉపాధి కూలీలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి నేత మాసినేని రామయ్య పార్థివ దేహానికి మంత్రి కొల్లు రవీంద్ర తో కలిసి నివాళులర్పించిన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్







**అనంతపురం, కదిలించే వార్త, మే 22 :**



అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాసినేని గ్రాండ్ హోటల్ యజమాని మాసినేని రామయ్య మృతిపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సంతాపం తెలియజేశారు. నేడు ఆయన పార్థివ దేహానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తో కలిసి ఆయన పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ అంటే ఎంతో అభిమానించే రామయ్య పార్టీకి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తూ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తమ సానుభూతిని తెలియజేశారు.

## ముద్దలాపురం వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లో క్లారిఫ్లాక్యులేటర్ శుభ్రత పనులు పరిశీలించిన కమీషనర్






**అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, మే 22 :**

అనంతపురము నగరపాలక సంస్థ కమీషనర్ శ్రీ య. జస్వంత్ రావు, శ్రీ ాజు రాజశేఖర్ తో కలిసి ముద్దలాపురము ఫిల్ట్రేషన్ ప్లాంట్‌ను పరిశీలించారు. ప్రజలకు తెలియజేయునది ఏమనగా, అనంతపురము నగర ప్రజలకు నాణ్యమైన త్రాగునీరు అందించుట నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యంగా భావించి, ముద్దలాపురము వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా క్లారిఫ్లాక్యులేటర్‌లో పేరుకుపోయిన స్లడ్జ్‌ను పూర్తిగా తొలగించి, సంబంధిత ట్యాంకులను శుభ్రపరచడం జరుగుచున్నది.ఈ సందర్భంగా ప్లాంట్‌లో జరుగుతున్న త్రాగునీటి శుద్ధి ప్రక్రియ, నీటి నాణ్యత ప్రమాణాలు, యంత్రాల పనితీరు మరియు నిర్వహణ పనులను సమీక్షించారు. ముద్దలాపురం నీటి శుద్ధి కేంద్రం వద్ద, ఫిల్టర్ బెడ్స్ పరిశీలించడం జరిగింది, అక్కడ జరుగుతున్నటువంటి నీటి శుద్ధీకరణ ప్రక్రియలు అనగా ఆలం, క్లోరినేషన్, ప్రక్రియ మొదలగు వాటిని పరిశీలించారు. ఇక్కడ పనిచేస్తున్నటువంటి సిబ్బంది అందరూ కూడా బాధ్యతగా పనిచేయాలని కమీషనర్ చెప్పడం జరిగిందిఅదేవిధంగా ఫిల్ట్రేషన్ యూనిట్లు, నీటి పంపింగ్ వ్యవస్థలు మరియు ఇతర పరికరాలను కూడా సాంకేతిక సిబ్బంది పర్యవేక్షణలో పరిశీలించి అవసరమైన మరమ్మతులు ఎప్పటికప్పుడు చేయించాలని అధికారులకు చెప్పడం జరిగింది. నీటి శుద్ధి ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించుట ద్వారా ప్రజలకు పరిశుభ్రమైన, సురక్షితమైన మరియు నాణ్యమైన త్రాగునీరు నిరంతరాయంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమీషనర్ తెలిపారు.ప్లాంట్ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, సిబ్బంది ఎప్పటికప్పుడు నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అధికారులకు, కమీషనర్ ఆదేశించారు. అలాగే ప్రజలు కూడా త్రాగునీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని, నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమాములో SE రాజశేఖర్, జుజు చంద్రశేఖర్ , ఙజు సత్యనారాయణ, ాజు సాయినాథ్ మరియు సంబంధిత వాటర్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మైన్స్, ఎక్సైజ్ శాఖలను ప్రక్షాళన చేస్తున్నాం..

**- : రాయలసీమ ప్రాంతంలో ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.**

**- : ఇసుక విధానం, క్వారీ నిధుల విషయంలో సమస్యలను పరిష్కరించి త్వరితగతిన అనుమతులు ఇవ్వాలి**

**- : ఎన్.డి.పి.ఎల్ నేరాలను పూర్తిగా నియంత్రించడంతో పాటు, ఐడి నేరాలు మళ్లీ పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి**

**- : రాష్ట్ర ఎక్సైజ్, గనులు ఙ జియాలజీ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర**

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 22 :-**

అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జిల్లా గనులు మరియు ఎక్సైజ్ శాఖ అధికారులతో వేరువేరుగా రాష్ట్ర ఎక్సైజ్, గనులు ఙ జియాలజీ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, డిఆర్ఓ ఏ.మాలోల, తదితరులు పాల్గొన్నారు.– ఈ సమావేశంలో అనంతపురం మైన్స్ డిడి ఆదినారాయణ, శ్రీ సత్యసాయి జిల్లా డిఎంజివో షేక్ అమీర్ భాష, డివిజనల్ అధికారి ఓబుల్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ వరప్రసాద్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ కె.ఎస్.వి.ప్రసాద్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.రామ్మోహన్ రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గోవిందనాయక్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు రేవతి, నరసింహులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.– ముందుగా గనులు శాఖపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా మైన్స్ డీడీ మాట్లాడుతూ జిల్లాలో గనుల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యకలాపాలను, కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తోందని, జిల్లాలో సానుకూల ప్రజా దృక్పథం మరింత మెరుగుపడాలన్నారు. ఉచిత ఇసుక విధానంలో, క్వారీ నిధుల విషయంలో అనుమతులకు సంబంధించి సమస్యలను పరిష్కరించి త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. ఇసుకను కర్ణాటక, ఇతర ప్రాంతాలకు తరలించకుండా అప్రమత్తంగా ఉంటూ గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే వానాకాలంలో ఇబ్బంది లేకుండా అవసరమైన ఇసుకను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త ఇసుక రీచ్ లను కూడా గుర్తించాలని ఆదేశించారు.– అనంతరం జిల్లా ఎక్సైజ్ శాఖపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలలో నమోదవుతున్న ఆదాయ వృద్ధి, నేరాల గుర్తింపు, అలాగే మద్యం దుకాణాలు మరియు బార్లలో జరుగుతున్న ఉల్లంఘనలను అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్.డి.పి.ఎల్ నేరాలను పూర్తిగా నియంత్రించడంతో పాటు, ఐడి నేరాలు మళ్లీ పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మద్యం దుకాణాలు మరియు బార్లలో జరుగుతున్న నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. – తదనంతరం అక్కడే అర్బన్ ఎమ్మెల్యే, ఆర్టీసీ జోనల్ చైర్మన్ లతో కలిసి మంత్రి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఉచిత ఇసుక విషయంలో మైనింగ్ అధికారులు పకడ్బందీగా ఉండాలనీ మైనింగ్ అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలనీ సూచించారు. నాటు సారా, మద్యం అక్రమ రవాణా, షాపుల టైమింగ్స్, వీ్రా విషయంలో అధికారులకు కీలక సూచనలు చేశారు. గత ప్రభుత్వంలో మైన్స్ మరియు ఎక్సైజ్ శాఖను భ్రష్టు పట్టించారనీ, ప్రస్తుత ప్రభుత్వం వాటన్నింటినీ ప్రక్షాళన చేస్తోందనీ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజల సౌకర్యార్థం ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చారని, కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఉచిత ఇసుక పాలసీ అమలుతో ప్రభుత్వానికి ఎలాంటి ఆదాయం లేకుండా ప్రజలకు నామ మాత్రము రుసుముతో అందిస్తున్నామని తెలిపారు. 3 లక్షల టన్నులు ఇసుకను అనంతపురము జిల్లాలోని ప్రజలకు అందించామనీ, దీనివల్ల ప్రభుత్వానికి రావాల్సిన 30 కోట్ల రూపాయల ఆదాయాన్ని వదులుకుని ప్రజలకు మేలు చేకూర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామనీ అన్నారు. అక్రమాలకు తావులేకుండా కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీల ద్వారా పర్యవేక్షణ జరుగుతోంది. డిసిల్టేషన్ పాయింట్లను, రీచ్ లను ఓపెన్ చేయడం జరిగిందనీ, గత ప్రభుత్వంలో వేధింపులు ఉన్నాయనీ, ఈ ప్రభుత్వంలో ప్రజలకు ఎంతో మేలు జరుగుతోంది అని అన్నారు. జొన్నగిరిలో గోల్డ్ మైనింగ్ ప్రవేట్ ఏజెన్సీ ద్వారా తవ్వి తీసే కార్యక్రమం జరుగుతోందనీ, అలాగే మన జిల్లాలో రామగిరి ప్రాంతంలో కూడా కొత్త గనుల కోసం టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామనీ తెలిపారు. అనంతపురం జిల్లాలోని కలర్ గ్రానైట్ సమస్యలను పరిష్కరించి, కర్ణాటకతో ఉన్న రాయల్టీ వివాదాలను సర్దుబాటు చేస్తామనీ అన్నారు.మన ఆంధ్రప్రదేశ్ లో మైనింగ్ సంబంధిత గొప్ప నిల్వలు ఉన్నాయనీ, ఒడిశా తర్వాత అత్యధిక ఐరన్ ఓర్ సామర్థ్యం



ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని గుర్తు చేశారు. నెల్లూరు మరియు ఇతర ప్రాంతాల్లో సోలార్ ప్యానెల్స్‌కు అవసరమైన క్వార్ట్జ్ నిక్షేపాలను గుర్తించామన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ సహకారంతో విశాఖపట్నంలో రెండు రేర్ ఎర్త్ మినరల్స్ పార్కులను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో ఎక్సైజ్ పాలసీ అధ్వాన్నంగా వారు చెప్పిన బ్రాండ్ లను మాత్రమే పెట్టీ అమ్మి ప్రజలను అనారోగ్యం పాలు చేశారనీ అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రకాల బ్రాండ్స్ అందుబాటులో పెట్టి ప్రజలకు నాణ్యమైన మద్యం అందుబాటులో ఉంచామని అన్నారు. ఎక్సైజ్ ఆదాయం దళారులు దోచుకునే విధంగా గతంలో ఉండేది. కానీ నేడు ఆన్లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ఎప్పటికప్పుడు చెక్ చేస్తూ అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం మద్యం వ్యాపారంలో దాదాపు 15,000 కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడింది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మల్టీ నేషనల్ బ్రాండ్లను అందుబాటులోకి తీసుకువచ్చామనీ అన్నారు. మద్యం నాణ్యతను పరీక్షించడానికి ఐదు ప్రాంతాలలో అత్యాధునిక లాబొరేటరీలను ఏర్పాటు చేశామన్నారు. అభివృద్ధి మరియు రాజకీయ అంశాలు రాయలసీమ ప్రాంతంలో ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ అన్నారు. మన రాష్ట్రానికి ప్రభుత్వంపై నమ్మకంతో అనేక ప్రాజెక్టులు వస్తున్నాయనీ, పరిశ్రమల స్థాపన ద్వారా ఉపాధి కల్పించడమే ధ్యేయంగా కియా మోటార్స్, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి సంస్థల తరహాలో మరిన్ని పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని పేర్కొన్నారు. పదవీ కాంక్షతో బురద చల్లే మాటలు జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతున్నాడనీ తెలిపారు. ఈ మధ్యనే లక్ష కోట్ల రూపాయల పెట్టుబడితో రక్షణ రంగంలో పెద్ద ప్రాజెక్ట్ సత్యసాయి జిల్లాలో శ్రీకారం చుట్టారనీ అన్నారు. అమరావతి రైతులు మన రాజధానికి మరింత భూములు అందిస్తామని ముందుకు వస్తుంటే వారిని తప్పుదోవ పట్టించేలా వ్యాఖ్యలు చేస్తున్నారనీ ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను గమనించాలనీ అన్నారు.

## రాయదుర్గం విద్య ఆణిముత్యాలకు ప్రతిభా పురస్కారాలను పంపిణీ

**- కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు..**

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 22 :**

రాయదుర్గం పట్టణంలోని జయంతి రాధాకృష్ణ కల్యాణ మండపంలో శుక్రవారం రాయదుర్గం విద్య ఆణిముత్యాలకు ప్రతిభా పురస్కారాలను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించగా, ఇందులో ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గతేడాదికన్నా పదవ తరగతిలో ఏడు శాతం అధికంగా ఉత్తీర్ణత కావడం జరిగిందని, గతేడాది 70 శాతం ఉంటే ఈ ఏడాది 77 శాతం ఉత్తీర్ణత అయ్యారని, వచ్చే ఏడాది ఉత్తీర్ణత శాతం మరింత పెంచాలన్నారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సదుపాయాలను కల్పించడం జరుగుతోందన్నారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలకన్నా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు మంచిగా ఉన్నాయని, ఈ విషయం అందరికీ తెలియజేయాలన్నారు. ప్రతి పిల్లవాడు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా తల్లిదండ్రులకు అవగాహన



కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

# 74 ఉడేగోళం గ్రామంలో ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం

**- : పాల్గొన్న ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, తదితరులు..**

**- : రాబోయే 15 నుండి 20 నెలల్లో రెవెన్యూ సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం.**







**రాయదుర్గం మండలం, కదిలించే వార్త, మే 22 :**

– రాయదుర్గం మండలంలోని ఉడేగోళం గ్రామంలో 74 ఉడేగోళం గ్రామంలో శుక్రవారం ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించగా, కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతుల నుంచి సమస్యలను తెలుసుకుని వారి నుంచి వినతి పత్రాలను విప్, కలెక్టర్, జెసి స్వీకరించారు.– ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు సందర్శనలు కార్యక్రమం కింద 74 ఉడేగోళం గ్రామాన్ని ఎంచుకోవడం అదృష్టమని, ప్రతి శుక్రవారం నాలుగు వారాలపాటు జిల్లా కలెక్టర్ గ్రామంలో ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, దీంతో ఈ గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. గ్రామ ప్రజలందరూ అధికారులతో సహకరించి ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారన్నారు. గ్రామంలో రెవెన్యూ సమస్యలతో పాటు మిగిలిన సమస్యలు కూడా పరిష్కరించాలన్నారు.– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలన్నీ కూడా పరిష్కారం అవుతుంటాయని, ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు సందర్శనలు కార్యక్రమంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ఆ విలేజ్ సర్వేయర్, మండల్ సర్వేయర్, మండల్ సిబ్బంది అందరూ కూడా ఆ ఒక్క రోజు పూర్తిగా గ్రామంలోనే ఉంటారన్నారు. అదే కాకుండా వారు తర్వాత మళ్లీ అదే గ్రామానికి వస్తారన్నారు. సుమారుగా జిల్లా వ్యాప్తంగా ఖచ్చితంగా ఒక సంవత్సరంలో ప్రతి ఒక్క గ్రామంలోనూ కూడా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందులో కొన్ని గ్రామాల్లో ఎక్కడైతే ఎక్కువ గ్రీవెన్స్ ఉన్నాయో, ఆ గ్రామాలని ముందుగా ఎంపిక చేసుకోమని చెప్పడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క గ్రామాన్ని కూడా సుమారు ఒక సంవత్సరం సమయం లోపల విజిట్ చేసుకొని... నిజాయితీగా సమస్యలను పరిష్కారం చేయడానికి అవకాశాలు దొరుకుతాయన్నారు. ఎక్కడైతే గ్రీవెన్స్ ఎక్కువ ఉన్నాయో ఆ గ్రామాలని ఎంపిక చేసుకొని సంబంధిత తహసిల్దార్ ఆ ఒక్క గ్రామానికి వెళ్ళడం జరుగుతుందని, రెండు సార్లు, మూడు సార్లు, నాలుగు సార్లు వెళ్ళినప్పటికీ ఏవైతే మనం పరిష్కారం చేయగలుగుతామో, అవన్నీ ఖచ్చితంగా పరిష్కారం చేయడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. ఏవైతే పరిష్కారం చేయలేమో, అలాంటివి కూడా అక్కడ ఉన్న ప్రజలకు చెప్పడానికి అవకాశం వస్తుందన్నారు. కొంతమందికి సంబంధిత విషయాల పట్ల అవగాహన కల్పించిన తర్వాత గొడవలు కూడా తగ్గడానికి అవకాశం ఉన్నాయని, ఈ యొక్క ఉద్దేశంతోనే మనం ఈ కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందన్నారు. తహసిల్దార్ గ్రామ గ్రామానికి వెళ్ళినప్పుడు ఈ కార్యక్రమానికి సంబంధించి అవగాహన తీసుకురావడానికి అవకాశాలు ఉంటాయన్నారు. ప్రజలు కూడా ఇలాంటి కార్యక్రమంలో ఎక్కువ భాగం పాల్గొంటారనే ఉద్దేశంతో సీఎం గారు ఈ విధంగా కూడా చేయమని చెప్పడం జరిగిందని, ఇందులో భాగంగా మన జిల్లాలో కూడా ఈరోజు ఈ కార్యక్రమం మొదలుపెట్టామన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాబోయే 15 నుండి 20 నెలల్లో రెవెన్యూ సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం మన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక గ్రామం – నాలుగు సందర్శనలు కార్యక్రమం శరవేగంగా సాగుతోందన్నారు. గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు, ఈ కార్యక్రమానికి చాలా వ్యత్యాసం ఉందని, గతంలో గ్రామాల నుంచి అర్జీలు తీసుకుని తహసిల్దార్ లేదా ఆర్డీఓ ఆఫీసుల్లో పరిష్కరించేవారని, కానీ ఇప్పుడు, సమస్యల పూర్తి నివారణ కోసం ప్రతివారం ఒక తహసిల్దార్ ఒకే గ్రామాన్ని వరుసగా నాలుగు వారాల పాటు సందర్శిస్తారన్నారు. మొదటి వారం గ్రామంలో ముందస్తుగా దండోరా వేయించి ప్రచారం కల్పిస్తారని, ప్రజల నుంచి రెవెన్యూ సమస్యలపై అర్జీలు స్వీకరించి, వారికి రసీదులు అందజేస్తారన్నారు. రెండో ఒ మూడో వారంలో స్వీకరించిన అర్జీలను ఒక వారం వ్యవధిలో వీలైనంత వరకు పరిష్కరించి, తదుపరి వారాల్లో మళ్లీ అదే గ్రామానికి వెళ్లి పురోగతిని సమీక్షిస్తారన్నారు. నాల్గవ వారం తహసిల్దార్ తన టీంతో (విలేజ్ సర్వేయర్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, రెవెన్యూ సిబ్బంది) కలిసి గ్రామంలోనే ఉండి, సాధ్యమైన అన్ని సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తారని, ఒకవేళ సాంకేతిక లేదా చట్టపరమైన కారణాల వల్ల ఏదైనా సమస్య పరిష్కారం కాకపోతే, ఆ విషయాన్ని నేరుగా గ్రామస్తుల సమక్షంలోనే దరఖాస్తుదారునికి స్పష్టంగా వివరిస్తారన్నారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 50 శాతం పైగా రీ-సర్వే పనులు పూర్తయ్యాయని, మిగిలిన గ్రామాల్లో రాబోయే సంవత్సరంలోగా రీ-సర్వే పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గత రెండు వారాలుగా ఈ కార్యక్రమం ముమ్మరంగా సాగుతోందని, ఇప్పటికే 32 గ్రామాల్లో తహసిల్దార్లు రెండు విడతల సందర్శనలను పూర్తి చేశారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ స్థాయి అధికారులు కూడా ప్రతి నియోజకవర్గంలో నెలకు కనీసం ఒక గ్రామాన్ని సందర్శించి పర్యవేక్షిస్తున్నారన్నారు. ఒక్కొక్క తహసిల్దార్ పరిధిలో 15 నుండి 20 రెవెన్యూ గ్రామాలు ఉంటాయని, రాబోయే 15 నుండి 20 నెలల కాలంలో ప్రతి గ్రామాన్ని ఈ కార్యక్రమం కింద కవర్ చేస్తామని చెప్పారు. మొదటి విడతగా జిల్లాలోనే అత్యధికంగా రెవెన్యూ సమస్యలు ఉన్న గ్రామాలను ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామాన్ని "రెవెన్యూ గ్రీవెన్స్ లేని గ్రామం"గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికుమార్, ఆయా శాఖల అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# జీవవైవిధ్య చిత్రలేఖన పోటీలలో పోలీస్ పిల్లల ప్రతిభ

**- విజేతలను అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ IPS**



**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, మే 22 :**

అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ బయోడైవర్సిటీ -- 2026) పురస్కరించుకొని నగరంలో నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీలలో పోలీస్ సమ్మర్ క్యాంప్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, ఐపిఎస్ గారి ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న "పోలీస్ చిల్డ్రన్స్ సమ్మర్ క్యాంప్" నుండి ఈ పోటీలలో ఐదుగురు విద్యార్థులు పాల్గొనగా, ముగ్గురు విద్యార్థులు టాప్ బహుమతులను కైవసం చేసుకున్నారు.

నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు "జీవవైవిధ్యం" అనే అంశంపై ఈ చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఇందులో పోలీస్ చిల్డ్రన్స్ సమ్మర్ క్యాంప్ విద్యార్థులు జూనియర్ కేటగిరిలో తమ కుంచెతో పర్యావరణ స్పృహను చాటిచెప్పి క్రింది బహుమతులను సాధించారు

సస్మిత్ (6వ తరగతి): పోటీలలో అత్యంత విశిష్ట ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి తో పాటు రూ. 500 నగదు పురస్కారాన్ని అందుకున్నాడు.


ఎం. ధనుష్ (6వ తరగతి): తన సృజనాత్మకతతో ద్వితీయ బహుమతి ని సొంతం చేసుకున్నాడు.

పి. వేదాంత సాయి (6వ తరగతి): ఉత్తమ ప్రతిభకు గాను కన్సొలేషన్ బహుమతి కి ఎంపికయ్యాడు.

జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో గెలుపొంది, సమ్మర్ క్యాంప్‌కు మరియు పోలీస్ కుటుంబానికి గర్వకారణంగా నిలిచిన విజేత విద్యార్థులను జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, ఐపిఎస్ గారు ఈరోజు తమ చాంబర్ నందు ప్రత్యేకంగా పిలిపించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు విద్యార్థులను ప్రశంసిస్తూ... పోలీస్ పిల్లల సృజనాత్మకతను, దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికే ఈ సమ్మర్ క్యాంప్ ఎంతగానో దోహదపడుతోందని, ఇలాంటి పోటీలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. బహుమతులు సాధించిన పిల్లలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.

# ఘనంగా జరిగిన శుక్రవారం శ్రీ కొత్త కోట సుంకులమ్మ అమ్మవారి అధిక మాస పూజ, ఒడి బియ్యం కార్యక్రమం

**- సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 శుక్రవారాలు జరగనున్న ఒడిబియ్యం కార్యక్రమం పదవవారం శ్రీ కొత్త కోట సుంకులమ్మ దేవాలయంలో అమ్మవారికి ఘనంగా జరిగింది.**







**అనంతపురం, కదిలించే వార్త, మే 22 :**

పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని లలితా సహస్రనామ పారాయణం నిమ్మకాయ , దీపాలతో పూజ ఖడ్గమాల , మణిదీప వర్ణన, కనకదార శోత్రంమొదలగు పూజలు నిర్వహించారు. అనంతరం అధిక మాస మొదటి శుక్ర వారం పురస్కరించుకొని శ్రీ కొత్త కోట సుంకులమ్మ అమ్మవారికి ఒడి బియ్యం పెట్టినారు.ఒడి బియ్యం జరగని ఇద్దరికి మహిళలకు ఓడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు54 వారాలకు ఆర్థిక సహాయాన్ని శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నారుఅధికమాసం మొదటి శుక్రవారం అమ్మవారికి ప్రీతికరంగా 33రకాల వత్తులతో 33 దీపాలతో ప్రత్యేక హారతులు ఇచ్చినారు.ఆలయ నిర్వాకులు శాశ్వత ధర్మకర్త మనోజ్ అర్చకులు వరలక్ష్మి అమ్మ వారి కార్యక్రమాన్ని శాస్త్రోతంగా నిర్వహించినారనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ

సాయికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవకర్త రుక్మిణి సాయి ట్రస్ట్ బృందంరాఘవేంద్ర, ఎజం. ప్రకాష్,జ్యోతి ,భువన ,పల్లవి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.




# చలికాలంలో గుండెపోటు ప్రమాదం ఎందుకు పెరుగుతుంది? అసలు కారణాలు ఇవే!



చలికాలంలో శరీరం ఇప్పటికే వెచ్చగా ఉండటానికి జీవక్రియను పెంచడానికి ప్రయత్నిస్తుంది. మనం మార్నింగ్ వాక్ చేయవలసి వస్తే ఉదయం చలి నుండి మనల్ని మనం రక్షించుకోవాలి. మన తల, చెవులు, చేతులు, కాలి వేళ్లను కప్పుకోవాలి. మీ ఛాతీ.. గుండెపోటు వచ్చిందంటే చాలు ఎంతో జాగ్రత్తగా ఉండాలి. కొన్ని సార్లు ఒక్కసారి వచ్చిన గుండెపోటుతోనే మరణాలు సంభవిస్తుంటాయి. ఒకసారి వచ్చి వెళ్లిందంటే జాగ్రత్తగా ఉండటం మంచిదని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. ఈ మధ్య కాలంలో గుండెపోటు వచ్చేవారి సంఖ్య పెరిగిపోతోంది. ఉన్నట్టుండి గుండె పోటు వచ్చి కుప్పకూలిపోతున్నారు. ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. గుండెపోటు రాగానే నిమిషాల్లో ఆస్పత్రికి చేరిస్తే గోల్డెన్ అవర్స్‌గా భావిస్తారు. ఇక చలికాలంలో గుండె సమస్యలు పెరుగుతాయి. గుండె సంబంధిత వ్యాధులున్నవారు చలికాలంలో అప్రమత్తంగా ఉండాలంటున్నారు. ఉదయాన్నే చలి మీ గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ప్రత్యేకించి ఎవరైనా వార్మప్ లేకుండా వ్యాయామం చేస్తే లేదా సరిగ్గా దుస్తులు ధరించకపోతే ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది. ఎపినెఫ్రిన్, నోర్‌పైన్‌ఫ్రైన్, కార్టిసాల్ వంటి కొన్ని హార్మోన్ల స్రావం పెరగడం వల్ల చాలా వరకు గుండెపోటులు ఉదయం 4 నుండి 10 గంటల మధ్య వస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇవి ఆక్సిజన్ డిమాండ్, రక్తపోటు పెరుగుదలను ప్రేరేపిస్తాయి. ఇది కాకుండా ఎండోథెలియల్‌ప్రొజెనిటర్ కణాల స్థాయి తగ్గడం కూడా గుండెపోటు అవకాశాలను పెంచుతుంది.

# శీతాకాలంలో డి-విటమిన్ లెవెల్స్ పెంచే 3 ఫుడ్ సీక్రెట్స్! ఎండతో పనేలేదు




ఆరోగ్యానికి అత్యంత అవసరమైన పోషకాల్లో విటమిన్-డి కీలక పాత్ర పోషిస్తుంది. ఇది కేవలం ఎముకల బలానికే కాకుండా, కాల్షియం, ఫాస్ఫరస్‌లను శరీరం గ్రహించేలా చేసి, రోగనిరోధక వ్యవస్థను శక్తివంతం చేస్తుంది. విటమిన్-డి మన మానసిక స్థితిని, శక్తి స్థాయిలను కూడా ప్రభావితం చేస్తుంది. అయితే, చలికాలంలో సూర్యరశ్మి తక్కువగా దొరుకుతున్నందున, కేవలం ఎండపైనే ఆధారపడకుండా, విటమిన్-డి స్థాయిలను పెంచుకునేందుకు ఆహార మార్గాలు తప్పనిసరి. విటమిన్-డి లోపం చాలా నెమ్మదిగా మొదలవుతుంది. అందుకే అలసట, బలహీనమైన ఎముకలు వంటి లక్షణాలు త్వరగా కనిపించవు. వృద్ధులు, రాత్రి షిఫ్టుల్లో పనిచేసేవారు, ఎక్కువగా ఇళ్లలోనే గడిపేవారు, నలుపు రంగు చర్మం ఉన్నవారు, పూర్తిగా శాకాహారం తీసుకునేవారు ఈ లోపానికి గురయ్యే ప్రమాదం ఉంది. ఈ లోపం రాకుండా చూసుకోవాలంటే, నిత్యం కొన్ని ఆహార మార్పులు చేసుకోవడం ఉత్తమం.కొవ్వు చేపలు, పుట్టగొడుగులే కీలకంసూర్యరశ్మి సరిగా లేనప్పుడు ఆహారమే ప్రధాన ఆధారం. సాల్మన్, ట్యూనా, మాకరెల్ వంటి కొవ్వు అధికంగా ఉన్న చేపల్లో విటమిన్-డి పుష్కలంగా లభిస్తుంది. ఈ చేపలను వారానికి కనీసం ఒకటి రెండు సార్లు తీసుకుంటే, శరీరానికి కావాల్సిన విటమిన్-డి మోతాదు సులువుగా అందుతుంది. అంతేకాదు, వీటిలో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు, గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శాకాహారులకు అత్యుత్తమ మార్గం పుట్టగొడుగులు (మష్రూమ్స్). కొన్ని రకాల పుట్టగొడుగులు కిరణాలకు గురైనప్పుడు విటమిన్-డి2ను ఉత్పత్తి చేస్తాయి. అలాగే, గుడ్డు పచ్చసొనలోనూ కొంతమేర విటమిన్-డి నిల్వ ఉంటుంది. రోజువారీ ఆహారంలో వీటిని చేర్చుకోవడం ద్వారా లోపాన్ని అధిగమించవచ్చు. ఫోర్టిఫైడ్ ఆహారాలు, పరీక్షలుసహజంగా విటమిన్-డి నిల్వ లేని కొన్ని ఉత్పత్తులకు అదనంగా దీన్ని జోడించి అమ్ముతారు. వీటినే 'ఫోర్టిఫైడ్ ఆహారాలు' అంటారు. విటమిన్-డి కలిపిన ఆవు పాలు, మొక్కల ఆధారిత పాలు, పెరుగు, సిరియల్స్, నారింజ రసం వంటివి అందుబాటులో ఉన్నాయి. వీటిని కొనేముందు, లేబుల్‌పై విటమిన్-డి చేర్చబడినట్లు నిర్ధారించుకోవాలి.

# ఉదయాన్నే గుడ్డు తినేవారికి అలర్ట్.. ఇలా చేస్తే బలం కాదు బద్ధకం వస్తుంది!



ఉడికించిన గుడ్డు ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో లేదా రోజులో ఎప్పుడైనా తీసుకునే అత్యంత ఆరోగ్యకరమైన ఆహారం. గుడ్లు పూర్తి పోషకాల నిధి. అయితే, మీరు తరచుగా చేసే ఒక చిన్న తప్పు మీ ఆరోగ్యానికి పెను ప్రమాదంగా మారవచ్చు. మీరెంతో ఇష్టపడి, ఆరోగ్యం కోసం తీసుకునే ఉడికించిన గుడ్లను, కొన్ని ఆహార పదార్థాలతో కలిపి లేదా వెంటనే తీసుకుంటే... అవి మేలు చేయాల్సింది పోయి, మీ జీర్ణవ్యవస్థను పూర్తిగా అస్తవ్యస్తం చేస్తాయి. గుడ్లతో పాటు ఏయే ఆహారాలను తీసుకోకూడదో, ఈ డేంజరస్ కాంబినేషన్ల గురించి నిపుణులు ఏం చెబుతున్నారో వివరంగా తెలుసుకుందాం! గుడ్లు పోషక విలువలు అధికంగా ఉన్న అద్భుతమైన ఆహారం. చలికాలంలో ఇవి శరీరాన్ని వెచ్చగా ఉంచుతాయి కూడా. అయితే, గుడ్లను కొన్ని రకాల ఆహార పదార్థాలతో కలిపి తీసుకోవడం వలన లేదా గుడ్లు తిన్న వెంటనే వాటిని తీసుకోవడం వలన జీర్ణవ్యవస్థకు భంగం కలిగి, మొత్తం ఆరోగ్యానికి హానికరం అవుతుంది. ఈ ప్రతికూల కలయికలను నివారించడం చాలా ముఖ్యం.గుడ్లు తిన్న తర్వాత తీసుకోకూడని ముఖ్యమైన పదార్థాలు1. సోయా పాలు సోయా పాలలో కూడా ప్రోటీన్ అధికంగా ఉంటుంది. గుడ్లు, సోయా పాలను కలిపి తీసుకుంటే, జీర్ణవ్యవస్థపై ప్రోటీన్ లోడ్ పెరుగుతుంది. ఇది ప్రోటీన్ శోషణకు ఆటంకం కలిగించి, జీర్ణ సమస్యలకు మరియు అసౌకర్యానికి దారితీస్తుంది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710